నవతెలంగాణ
మనసు తెలుగు దినపత్రిక
1
ఆదిలాబాద్
శుక్రవారం | నవంబర్ 29, 2024 | www.navatelangana.com

ఆదిలాబాద్ జిల్లా ఖ్యాతిని చాటలి



నవతెలంగాణ-మంచిర్యాల

నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్‌లో నిర్వహించే రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ ఛాంపియన్ షిప్‌లో ఆదిలాబాద్ జిల్లా ఖ్యాతిని చాటాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు గొనె శ్యామ్ సుందర్ రావు అన్నారు. గురువారం మంచిర్యాల జిల్లా నుంచి బయలుదేరుతున్న బాలికల జట్టును ఉద్దేశించి ఆయన మాట్లాడారు. సబ్ జూనియర్, సీనియర్ విభాగంలో మన ఉమేన్ టీం ప్రతిభ కనబరిచి మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారని అదే విధంగా జూనియర్ విభాగంలో జరిగే బాలికల జట్టు రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబర్చి మొదటి స్థానాన్ని కైవసం చేసుకొని క్రీడా పథకాన్ని ఎగురావేయాలని అన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు దుస్తులు, మీటయిలు పంచి శుభకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కనపర్తి రమేష్ కోశాధికారి అలుగు వెల్లి రమేష్‌రెడ్డి, హ్యాండ్ బాల్ కోచ్ సునార్కర్ అరవింద్ సాయి, రాజశేఖర్ ఎంపికైన విధ్యా ర్థినులు సత్యబామా, శిరీష, వైష్ణవి, హాసిని, శృతి, స్ఫూర్తి పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

నవతెలంగాణ-లక్షెట్టిపేట



విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఎంపీడీఓ సరోజ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని మధ్యాహ్న భోజన సమయంలో ఆకస్మికంగా తనిఖీ చేసి మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. వంట గదిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రభుత్వం ప్రకటించిన మెనూ ప్రకారం భోజనం అందించాలని తాజా కూరగాయలతో వండిన కూరలతో భోజనం వడ్డించాలని సూచించారు. ఎంపీడీఓ వెంట ఎంపీఓ శ్రీనివాస్, స్పెషల్ ఆఫీసర్ కవిత ఉన్నారు.

ఎరుపెక్కిన ఎదులాపురం..!



- సీఐటీయూ కార్యాలయాన్ని ప్రారంభించిన బృందాకారత్
- జిల్లా కేంద్రంలో ఎర్రజెండాలతో భారీ ర్యాలీ
- బహిరంగ సభలో ప్రసంగించిన జాతీయ, రాష్ట్ర నాయకులు
- పోరాటాలతోనే సమస్యలు పరిష్కారమని పిలుపు
- జిల్లావ్యాప్తంగా భారీగా తరలివచ్చిన కార్మికులు

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి, ఆదిలాబాద్‌టౌన్

ఎదులాపురం ఎరుపెక్కింది.. ఎర్రజెండా రెపరెపలాడింది. కార్మికలోకం కదం తొక్కింది. కార్మికుల భవిష్యత్తు వేదిక సీఐటీయూ కార్యాలయం ఘనంగా ప్రారంభమైంది. ఇందుకు ఆదిలాబాద్ జిల్లా కేంద్రం వేదికైంది. గురువారం నిర్వహించిన బాశెట్టి మాధవరావు విజ్ఞాన కేంద్రం(సీఐటీయూ) కార్యాలయాన్ని రాజ్యసభ మాజీ సభ్యురాలు బృందాకారత్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు మాజీ న్యాయమూర్తి బి.చంద్రకుమార్, మాజీమంత్రి జోగు రామన్న, మాజీ ఎంపీ మిడియం బాబురావు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, సీఐటీయూ జాతీయ కోశాధికారి ఎం.సాయిబాబు, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్ తదితరులతో కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమెకు గుస్సాడీ నృత్యాలు, డప్పుచప్పుళ్లతో నాయకులు, కార్మికులు ఘన స్వాగతం పలికారు. అనంతరం సీఐటీయూ కార్యాలయం నుంచి కుమురంభీం చౌక్ మీదుగా ఆర్‌అండ్‌బీ అతిథి గృహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. దారి పొడవునా కార్మికులు ఎర్రజెండాలు చేతపట్టుకొని నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. గిరిజన కళాకారులు, చిన్నారులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం ఆర్‌అండ్‌బీ అతిథి గృహం వద్ద సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బొజ్జ ఆశన్న అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభలో బృందాకారత్ ప్రసంగించారు. తొలుత అందరికీ నమస్కారం అంటూ తెలుగులో మాట్లాడారు. ఉమ్మడి జిల్లాకు చెందిన మన్యం వీరుడు కుమురంభీం, రాంజీగోండ్ చేసిన త్యాగాలను గుర్తుచేశారు. వారి పోరాట ఘట్టాలను స్మరించుకున్నారు. వారు త్యాగాలు చేయడం మూలంగానే మనం ఈ రోజు వారిని గుర్తుచేసుకుంటున్నామని పేర్కొన్నారు. ఆదిలాబాద్‌కు తొలిసారి వచ్చానని ఇక్కడకు రావడం చాలా సంతోషంగా ఉందని వ్యాఖ్యానించారు. అనంతరం బహిరంగ సభకు హాజరైన జాతీయ, రాష్ట్ర నాయకులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో టీపీజీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారు రవికుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూసం సచిన్, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్, జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్, కోశాధికారి కె.సునీత, వ్యకాస రాష్ట్ర ఉపాధ్యక్షుడు లంక రాఘవులు, రైతు సంఘం అధ్యక్షుడు బండి దత్తాత్రి, ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆశాలత, మంచిర్యాల, కుమురంభీం జిల్లాల సీపీఎం జిల్లా కార్యదర్శులు సంకె రవి, కుశాన రాజన్న, ఆసిఫాబాద్ జిల్లా సీఐటీయూ కార్యదర్శి ముంజం శ్రీనివాస్, ముంజం ఆనంద్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామెర కిరణ్, బాశెట్టి మాధవరావు కుటుంబ సభ్యులు సాంబయ్య, మహారాష్ట్ర నాయకులు విజయ్, అర్జున్ అడె తదితరులు పాల్గొన్నారు.





దొంగ అరెస్ట్ నగదు, సెల్ ఫోన్ సీజ్



నవతెలంగాణ-కాసిపేట

మండలంలోని ముత్యంపల్లిలో జరిగిన దొంగతనం కేసును ఒక్క రోజులోనే కాసిపేట పోలీసులు ఛేదించారు. గురువారం పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆరెస్ట్ చేసిన దొంగ వివరాలను ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ వెల్లడించారు. ముత్యంపల్లి గ్రామానికి చెందిన బోడకుంట శ్యాంసుందర్‌కు చెందిన ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుర్తు తెలియని దొంగలు ఇంట్లో ప్రవేశించి బీరువా నుండి రూ.80,000 నగదును దొంగలించారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. దీంట్లో భాగంగా దర్యాప్తులో ముత్యంపల్లి గ్రామానికి చెందిన దాడి సాయి తేజ ఇంట్లో ఎవరూ లేని సమయంలో కిటికీ ఊచలు తీసి ఇంట్లోకి ప్రవేశించి బీరువాలో నుంచి రూ.80000 నగదును దొంగతనం చేసినట్లు వివరించారు. శుక్రవారం సోమగూడెం ఎక్స్ రోడ్ వద్ద నిందితుడిని పట్టుకొని ఆరెస్ట్ చేసినట్లు వివరించారు. దర్యాప్తులో దొంగతనం చేసిన వాటిలో రూ.20,000లతో సెల్ ఫోన్ కొనగా రూ.29,000లను ఖర్చు చేసినట్లు తెలిపారు. ఈ మేరకు రూ.31,000 నగదు, సెల్ ఫోన్ సీజ్ చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్ఐ తెలిపారు.

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

నవతెలంగాణ-జన్నారం



మహిళల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మంచిర్యాల జిల్లా డీఆర్డీఏ పీడీ కిషన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో ఆర్ఎస్ఈటీఐ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జ్యూట్ బ్యాగ్ తయారీ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధి పథంలో పయనించాలన్నారు. ఈ జ్యూట్ బ్యాగుల తయారీలో దాదాపు 35 మందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ తీసుకొని స్వయం ఉపాధి పెంపొందించుకొనుటకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మహిళలు సద్వినియోగం చేసుకోవాలనీ సూచించారు. కార్యక్రమంలో మండల తహసీల్దార్ రాజ మనోహర్ రెడ్డి, ఎంపీడీఓ శశికళ అదేవిధంగా ఆర్ఎస్ఈటీఐ సంస్థ డైరెక్టర్ మహమ్మద్ గౌస్, జాబ్స్ జేడియం రామ్ చందర్, ఏపీఎం బుచ్చన్న, మండల సమైక్య అధ్యక్షురాలు సప్న, ట్రైనర్స్ ఆశన్న, రమేష్, సతీష్ పాల్గొన్నారు.

సీసీఐ పరిశ్రమను తెరిపించాలి : బి.చంద్రకుమార్, హైకోర్టు మాజీ న్యాయమూర్తి

కార్మికుల పక్షాన పోరాడే సీఐటీయూ కార్యాలయం ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో మూతపడిన సీసీఐ పరిశ్రమను తెరిపించాలని డిమాండ్ చేస్తున్నా. రాజ్యాంగం ప్రజలకు అనేక హక్కులు కల్పించింది. వాటిని రక్షించుకోవాలి. దేశం ప్రమాదకరమైన పరిస్థితిలో ఉంది. రాజ్యాంగాన్ని తొలగించాలని బీజేపీ కుట్రలు చేస్తోంది. విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని వెనక్కి తీసుకురావాలి. ఈ నిధితో నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చేందుకు అవకాశం ఉంటుంది.





దోపిడీ లేని సమాజం కోసం పోరాటం : ఎం.సాయిబాబు, సీఐటీయూ జాతీయ కోశాధికారి

ఆదిలాబాద్‌లో సీఐటీయూ కార్యాలయం ప్రారంభించడం సంతోషంగా ఉంది. సీఐటీయూ అనేక పోరాటాలు చేసిందని కార్మికుల హక్కులు, దోపిడీ, పెట్టుబడిదారికి వ్యతిరేకంగా పోరాటాలు సాగించింది. దోపిడి లేని సమాజం కోసం నిరంతరం పోరాడుతోంది. ప్రస్తుతం నిరుద్యోగం తాండవిస్తోంది. రైల్వేలోనే 3.50లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. రక్షణ రంగంలో మరో 3లక్షల వరకు ఖాళీలు ఉన్నా కేంద్రం వీటిని భర్తీ చేయడం లేదు. లేబర్‌కోడ్‌లను తీసుకొచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తోంది. చట్టాలను కోడ్‌లుగా మార్చి కార్మికులకు అన్యాయం చేస్తోంది.





భూ సమస్యల పరిష్కారంలో విఫలం : మిడియం బాబారావు, మాజీ ఎంపీ

భూ సంబంధిత సివిల్ కేసుల పరిష్కారం విషయంలో అధికారయంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. ఐటీడీఏ పరిధిలో వస్తున్న సివిల్ కేసులను ఉన్నతాధికారికి పరిష్కరించే అధికారం ఉన్నా వాటిని హైకోర్టుకు పంపిస్తున్నారు. ఇక్కడే పరిష్కారం లభిస్తే కోర్టుకు వెళ్లాల్సిన అవసరం లేదు. భూములు కాజేయడానికి పెత్తందారులు కుట్రలు పన్నుతున్నారు. కార్మికులు, రైతులు, పేదలు సంఘటితంగా పోరాడాలి. వారికి రాజకీయ పరిజ్ఞానం అందించాలి.

వాగ్దానాల అమలులో ప్రభుత్వం విఫలం : పాలడుగు భాస్కర్, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి

అధికారంలోకి వస్తే వాగ్దానాలు నెరవేరుస్తామని హామీనిచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని నెరవేర్చడం లేదు. దేవుళ్లపై ఒట్టేసి అమలు చేస్తామని చెప్పింది. ఉచిత బస్సు సౌకర్యం తప్పితే మిగితా ఏ పథకం అమలు కావడం లేదు. కార్మికుల జీతాలు పెంచకుండానే జీఓలు జారీ చేస్తున్నారు. పెట్టుబడిదారుల కోసమే జీతాలు పెంచడం లేదు. ధర్నా చౌక్ ఎత్తివేసినప్పటికీ అక్కడికి వెళ్లగానే నిర్బంధిస్తున్నారు.





బీజేపీ రాజ్యాంగాన్ని భ్రష్టుపట్టిస్తోంది : చెరుపల్లి సీతారాములు, మాజీ ఎమ్మెల్సీ

బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని భ్రష్టు పట్టిస్తోంది. పేదలను అన్ని విధాలా అణిచివేయడానికి ప్రయత్నం చేస్తోంది. ప్రస్తుతం ప్రమాదకర పరిస్థితులు ఉన్నాయి. కార్మికులు అర్థం చేసుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పనులు చేపడుతోంది. హైడ్రాతో ఇండ్లు కూల్చడం, ఫార్మాకంపెనీలకు భూములు అప్పగించడం, గిరిజనులకు వ్యతిరేకంగా వ్యవహరించడం వంటి చర్యలకు పాల్పడుతోంది. వాగ్దానాలకు విరుద్ధమైన పనులు చేపడుతోంది. అదానీ,అంబానీలకు ఊడిగం చేస్తోంది.



అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి : పి.జయలక్ష్మీ, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు

కార్మికులు సైనికుల్లా పనిచేసి సీఐటీయూ కార్యాలయాన్ని నిర్మించుకోవడం అభినందనీయం. మహిళలు తలుచుకుంటే ఏదైనా సాధ్యమేనని నిరూపించారు. ఎరుపు రంగు హక్కులను సూచిస్తోంది. అంగన్‌వాడీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి. కనీస వేతనాలు అమలుచేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని పదకొండు ఏండ్లుగా పోరాడుతున్నా కేంద్ర ప్రభుత్వం స్పందించడం లేదు.

ప్రజా సంఘాలకు వేదిక లభించింది : దర్శనాల మల్లేష్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు

సీఐటీయూ నూతన కార్యాలయం ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉంది. గతంలో నిర్మాణం మొదలుపెట్టినప్పటికీ వివిధ కారణాలతో నిలిచిపోయింది. ప్రస్తుతం కొన్ని ఇబ్బందులు ఎదురైనా కార్మికవర్గం సహకారంతో పూర్తిచేసుకోగలిగాం. సీసీఐ సాధన కమిటీ ఇదే కార్యాలయంలో ఏర్పడింది. ప్రస్తుత భవనం ప్రజా సంఘాలకు వేదికగా నిలిచేందుకు దోహదపడనుంది.

మావోయిస్టు కుటుంబానికి నిత్యావసర సరుకులు పంపిణీ

- యోగ క్షేమాలు అడిగితెలుసుకున్న జైపూర్ ఏసీపీ



నవతెలంగాణ-జైపూర్

కోటపల్లి మండలం పారుపల్లి గ్రామంలో మావోయిస్టు ఆత్రం లచ్చన్న కుటుంబ సభ్యులకు జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. కోటపల్లి సీఐ, ఎస్ఐలతో కలిసి గురువారం పారుపల్లి గ్రామాన్ని సందర్శించిన ఆయన మావోయిస్టు ఆత్రం లచ్చన్న కుటుంబ సభ్యులను కలిసి వారి యోగ క్షేమాలు అడిగి తెల్సుకున్నారు. పిల్లల చదువులు, ఆరోగ్య స్థితిగతులు తెలుకున్నారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా ఆవసరమైన వైద్య సేవలు అందించడానికి ప్రభుత్వ పరంగా సిద్ధంగా ఉన్నామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కోటపల్లి సీఐ సుధాకర్, ఎస్ఐ రాజేందర్, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం చెన్నూర్ పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్‌లో నమోదవుతున్న కేసుల పరోగతి అడిగి తెలుసుకున్నారు.

నిర్ణీత గడవుతో డేటా ఎంట్రీ పూర్తి చేయాలి

- జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు

నవతెలంగాణ-జైపూర్

సమగ్ర కుటుంబ సర్వేకు సంబంధించిన డేటా ఎంట్రీ నిర్ణీత గడువుతో పూర్తి చేయకుంటే శాఖ పరమైన చర్యలకు బాధ్యులవుతారని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు హెచ్చరించారు. మండల పరిషత్ కార్యాలయంలో సర్వే డేటా ఎంట్రీ తీరును గురువారం ప్రత్యక్షంగా పరిశీలించారు. రోజుకు 40-50 ఎంట్రీలు పూర్తి చేయాలని, ఎన్యూమరేటర్లు దగ్గరుండి డేటా ఎంట్రీ పూర్తి చేయించాలని సూచించారు. అదేవిధంగా గ్రామ పంచాయతీల్లో నిరంతరాయంగా పారిశుధ్య పనులు కొనసాగించాలని ఆదేశించారు. తడి, పొడి చెత్త వేరువేరుగా సేకరించి గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ద్వార సెగ్రిగేషన్ షెడ్‌కు తరలించాలని, రోడ్ల మీద ప్లాస్టిక్ కవర్లు ఎక్కడ కూడా కన్పించకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యమంలో పంచాయతీ అధికారి శ్రీపతి బాపురావు, కార్యాలయం సిబ్బంది, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సర్వే ఎన్యూమరేటర్లు ఉన్నారు.



నాణ్యమైన భోజనాన్ని అందించాలి

నవతెలంగాణ-సిరికొండ

నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని తహసీల్దార్ తుకారాం అన్నారు. గురువారం మండలంలోని రాయిగూడ ఆశ్రమ ఉన్నత పాఠశాలను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వంటశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. మంచి పౌష్టికాహారాన్ని మెనూ ప్రకారం విద్యార్థులకు అందించాలని అన్నారు. అనంతరం పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆత్రం భాస్కర్ పాల్గొన్నారు.



లైఫ్ సర్టిఫికెట్లు అందజేయాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జర్నలిస్టు కుటుంబాలు లైఫ్ సర్టిఫికెట్లు అందజేయాలని జిల్లా పౌర సంబంధాల అధికారిణి బి.తిరుమల గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమ నిధి నుంచి మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు చెందిన లబ్ధిదారులకు ప్రతి నెల రూ.మూడు వేల చొప్పున మీడియా అకాడమి ద్వారా అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాలోని జర్నలిస్టుల కుటుంబాలు ఈ సంవత్సరం 2024-2025కు సంబంధించిన లైఫ్ సర్టిఫికెట్లను అందజేయాలని పేర్కొన్నారు. ఈనెల 29లోగా డీపీఆర్ఓ కార్యాలయంలో అందజేయాలని సూచించారు.



జ్యోతిబాపూలే వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

మహాత్మ జ్యోతిబా పూలే జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్న ప్రభుత్వం వర్ధంతిని మాత్రం నిర్వహించడం లేదని అఖిల భారతీయ మాలీ మహాసంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుకుమార్ పెట్కులే అన్నారు. గురువారం మాలీ సంఘం ఆధ్వర్యంలో పూలే వర్ధంతిని పురస్కరించుకొని ఎస్పీ కార్యాలయ ఆవరణలోని పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. 2008లో అప్పటి ప్రభుత్వం, సీఎం వైఎస్ఆర్ పూలే వర్ధంతిని అధికారికంగా నిర్వహించారని, కానీ ప్రస్తుత ప్రభుత్వం కేవలం జయంతిని మాత్రమే నిర్వహిస్తుందని సుకుమార్ పెట్కులే అన్నారు. సమాజంలో రుగ్మతలను దూరం చేయడంతో పాటు మహిళల చదువుకు ఆయన చేసిన కృషిని గుర్తిస్తు జయంతితో పాటు వర్ధింతిని కూడా అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా వారు చేసిన సేవలను గుర్తిస్తు పూలే దంపతులకు సమూచి స్థానం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు సాంబన్న షిండే, సతీష్, విజయ్, చంద్రశేఖర్, భాస్కర్, దేవిదాస్, స్వేరోస్ అధ్యక్షుడు పెంటపర్తి ఉశన్న పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘ భవనంలో...

బీసీ సంక్షేమ సంఘ భవనంలో పూలే వర్ధంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా మహాత్మ జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు చిక్కాల దత్తు మాట్లాడుతూ పూలే దంపతులను ఆదర్శంగా తీసుకోని ముందుకు సాగాలన్నారు. అదే విధంగా సమసమాజ స్థాపనకు కృషి చేసిన పూలే కృషిని గుర్తించి, వర్ధంతిని కూడా అధికారికంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కలాల శ్రీనివాస్, అశోక్, ప్రశాంత్, శ్రీనివాస్, బండారి దేవన్న ఉన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో...

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జ్యోతిబా పూలే వర్ధంతిని గురువారం నిర్వహించారు. బీసీ స్టడీ సర్కిల్ ఆవరణలోని పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యారంగంతో పాటు బాల్య వివాహాలపై ఆయన సేవలను నాయకులు కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు గుడిపెల్లి నగేష్, రఫీక్, శ్రీధర్, చరణ్ గౌడ్, శ్రావణ్ నాయక్, శ్రీలేఖ పాల్గొన్నారు.

తలమడుగు : సామాజిక న్యాయం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి, స్త్రీ విద్య కోసం మహాత్మా జ్యోతిబాపూలే దంపతులు చేసిన సేవలు చిరస్మరణీయమని అఖిల భారతీయ మాలీ మహా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ పెట్కులే అన్నారు. గురువారం సుంకిడి గ్రామ పాఠశాలలో మహాత్మ జ్యోతిబాపూలే 134వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుకుమార్ పెట్కులే మాట్లాడుతూ స్త్రీ విద్య కోసం జ్యోతిబా పూలే తన భార్య సావిత్రిబాయిని ఇంట్లోనే అక్షరాభ్యాస నేర్పించి, భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా 1848లో పూణే నగరంలో మొదటి బాలికల పాఠశాలను ప్రారంభించింది సావిత్రిపూలేనని అన్నారు. స్త్రీ సాధికారిత కోసం, స్త్రీల అభ్యున్నతి కోసం పూలేదంపతులు నాంది పలికారని, అంతేకాకుండా ఈ దేశంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాల కోసం రిజర్వేషన్లను ప్రతిపాదించింది కూడా జ్యోతిబాపూలే నేనని, అందుకే ఆయన్ని గురువుగా భావించి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో రిజర్వేషన్లను ప్రతిపాదించి సామాజిక న్యాయం, సమసమాజ నిర్మాణం కోసం కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస స్వామి, ఉపాధ్యాయులు సుజాత, గజానన్, సంజీవరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.



తమ గ్రామ సమస్యలు తీర్చాలి



నవతెలంగాణ-జైనథ్

మండలంలోని కోరట గ్రామ సమస్యల గురించి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రివర్యులు సీతక్కకి కోరట గ్రామవాసులు వినతిపత్రం అందజేశారు. సానుకులంగా స్పందించిన సీతక్క కోరట గ్రామ ప్రజలకి కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా న్యాయం జరిగేలా చూస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సీనియర్ నాయకుడు ఇందూరి వామన్, నైతం తులసిదాస్, పాట్న ప్రభాకర్, ఏముల రమేష్ పాల్గొన్నారు.

వన్యప్రాణుల సంరక్షణకు కృషి చేయాలి



నవతెలంగాణ-కడెం

అడవుల రక్షణ, వన్యప్రాణుల సంరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డిప్యూటీ రేంజ్ అధికారి ప్రకాశ్ సూచించారు. గురువారం మండలంలోని దోస్తునగర్ గ్రామస్తులకు అడవుల రక్షణ, వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన కల్పించారు. ఆయనతో పాటు సెక్షన్ అధికారి సురేందర్, బీట్ అధికారులు ప్రసాద్, సరిత ఉన్నారు.

ఖానాపూర్‌ను సందర్శించిన శిక్షణ ఐఏఎస్, ఐపీఎస్‌లు

నవతెలంగాణ-ఖానాపూర్

ఖానాపూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, మున్సిపల్ కార్యాలయాన్ని గురువారం శిక్షణ ఐఏఎస్, ఐపీఎస్‌లు సందర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అందిస్తున్న కోర్సులు, సౌకర్యాలు, కళాశాల నిర్వహణ తీరుపై ప్రిన్సిపల్ అబ్దుల్ హమీద్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా ఖానాపూర్ మున్సిపాలిటీ కార్యాలయానికి సందర్శించి ఖానాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి పనులుతో పాటు పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ రాజురా సత్యం, మున్సిపల్ కమిషనర్ మనోహర్‌గౌడ్ ఉన్నారు.

గిరిజన, గిరిజనేతరులకు రుణమాఫీ చేయాలి

నవతెలంగాణ-ఉట్నూర్

గిరిజన, గిరిజనేతరులకు రుణమాఫీ చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ భారత చవాన్ అన్నారు. గురువారం మండలంలోని గ్రామపంచాయతీ కార్యాలయం నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకు ర్యాలీగా వెళుతూ నిరసన తెలిపి, సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఆర్డీఓ కార్యాలయం సూపరింటెండెంట్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ప్రజలు అత్యధికంగా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో 1950 సంవత్సరాల కంటే ముందు నుంచి గిరిజన, గిరిజనేతరులు భూమిసాగు చేస్తున్నారని, కొందరికి పట్టాలు ఉండగా, కొందరికి పహానీల ద్వారా బ్యాంకు నుంచి లోన్ రుణాలు పొందుతున్నారని అన్నారు. పట్టాలు లేక ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ప్రజలు దూరం అవుతున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి గిరిజనులతో పాటు గిరిజనేతరులకు పట్టాలు ఇచ్చి రైతుబంధు, రైతుబీమా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నేతావత్ రాందాస్, గిరిజనేతరులు మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-సిరికొండ

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ తుకారాం అన్నారు. గురువారం మండల కేంద్రంలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా కళాకారులతో కళజాత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తామని అన్నారు. ప్రతి ఇంటింటికీ ప్రభుత్వ పథకాలైన మహాలక్ష్మి, రైతు రుణమాఫీ, ఉచిత గ్యాస్ సిలిండర్, గృహ జ్యోతి తదితర పథకాలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ విలాస్, కళజాత బృందం పాల్గొన్నారు.

నూతన ఎస్సైగా దివ్యభారతి బాధ్యతలు స్వీకరణ

నవతెలంగాణ-బేల

మండల పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా దివ్యభారతి గురువారం బాధ్యతలు స్వీకరించారు. మండల కేంద్రంలో ఇంతకు ముందు పని చేసిన ఎస్సై రాధికా తాంసి మండల కేంద్రానికి బదిలీ కావడంతో బేల మండల కేంద్రానికి దివ్యభారతి పూర్తి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై దివ్యభారతి మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. చట్టాన్ని ఎవరు చేతిలోకి తీసుకోవద్దని అన్నారు. మహిళలు, సైబర్ క్రైమ్, ఇవ్ టిజింగ్‌పైన ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. పోలీసు సిబ్బంది, మండల విలేకరులు నూతన ఎస్సైకి శుభాకాంక్షలు తెలిపారు.

విద్యార్థులకు సురక్షితమైన ఆహారం అందజేయాలి

నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

విద్యార్థులకు సురక్షితమైన పౌష్టికాహారం అందించాలని ఏఐఎస్ఎఫ్ నిర్మల్ జిల్లా సమితి కన్వీనర్ కైలాస్ అన్నారు. గురువారం నిర్మల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాఠశాలలకు గురుకుల హాస్టళ్లలో సరఫరా అవుతున్న ఆహార వస్తువుల నాణ్యతపై ప్రభుత్వం ఫుడ్ సేఫ్టీ అధికారులతో తనిఖీలు చేయాలని కోరారు. ఫుడ్ పాయిజన్ జరిగి చికిత్స పొందుతున్న విద్యార్థులకు ప్రభుత్వమే మెరుగైన వైద్య సేవలు అందించాలని అలాగే విద్యార్థుల సంక్షేమంపై సీఎం సమీక్ష నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

గ్రూప్-2 మాక్ టెస్ట్ దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

నిర్మల్ జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మైనారిటీ యువకులకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహిస్తున్న గ్రూప్-2 పరీక్ష కోసం రెండు ప్రీ ఫుల్ మాక్ టెస్టులు నిర్వహిస్తున్నట్టు నిర్మల్ జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ అధికారి మోహన్ సింగ్ తెలిపారు. ఆసక్తిగల మైనారిటీ అభ్యర్థులు ఈనెల 25లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ మాక్ టెస్టు డిసెంబర్, 02, 03, 09, 10వ తేదీల్లో, ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు నిర్వహించనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో వెల్లడించారు.

కాంగ్రెస్ అసమర్థ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

- మాజీ మంత్రి జోగు రామన్న
- నేడు పార్టీ కార్యాలయంలో దీక్ష దివస్



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడిన స్ఫూర్తితోనే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జోగు రామన్న పిలుపునిచ్చారు. ఈనెల 29న పార్టీ కార్యాలయంలో నిర్వహించనున్న దీక్ష దివస్‌ను పురస్కరించుకుని గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని కార్యక్రమ వివరాలను వెల్లడించారు. తెలంగాణ సాధనే లక్ష్యంగా పద్నాలుగేళ్ల క్రితం అప్పటి ఉద్యమ నాయకుడు, మాజీ సీఎం కేసీఆర్ దీక్షను ప్రారంభించిన రోజును పురస్కరించుకుని దీక్ష దివస్‌ను నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. దాదాపు రెండు వేల మంది పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొననున్న కార్యక్రమంలో ఎటువంటి ఇబ్బంది కలుగకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలనీ సిబ్బందికి సూచించారు. మలిదశ ఉద్యమంలో కేసీఆర్ చేపట్టిన దీక్షకు ఎంతో ప్రాధాన్యత ఉందని, సమైఖ్య రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాన్ని ఖండిస్తూ ఆయన ఉద్యమానికి శంకారావం పూరించారని అన్నారు. దీక్ష దివస్ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ గంగాధర్‌గౌడ్ పరిశీలకులుగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలనీ, ఈ వేదిక ద్వార ప్రభుత్వ అసమర్థతను ప్రశ్నించే అవకాశం ఉందని పేర్కొన్నారు. సమావేశంలో నాయకులు రౌతు మనోహర్, ఇజ్జగిరి నారాయణ, రోకండ్ల రమేష్, సాజిదోద్దీన్, యూనిస్ అక్బనీ, యాసం నర్సింగ్‌రావు, ఆడపా తిరుపతి, దాసరి రమేష్, కుమ్ర రాజు, మెస్రం పరమేశ్వర్, బట్టు సతీష్, నవతె శ్రీనివాస్, దయానంద్, మౌర్య సురేందర్, ఖలీం, మహేష్ పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సైన్స్ పరిజ్ఞానం పెంచాలి

- కలెక్టర్ రాజర్షిషా



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

మూఢనమ్మకాలను దూరం చేయాలంటే విద్యార్థుల్లో సైన్స్ పరిజ్ఞానం పెంచాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. గురువారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లాస్థాయి చెకుముఖి సైన్స్ టాలెంట్ టెస్టును నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా కలెక్టర్ పాల్గొని, విద్యార్థులకు సైన్స్ పట్ల అవగాహన కల్పించారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ బహుమతులు అందించారు. డిసెంబర్ 14, 15, 16 తేదిల్లో రాష్ట్రస్థాయిలో చెకుముఖి సైన్స్ టాలెంట్ టెస్టు ఉంటుందని జిల్లా ప్రధాన కార్యదర్శి పెంటపర్తి ఉశన్న తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో మూఢనమ్మకాలు పెరుగుతున్నాయని, చిన్న రోగం వచ్చి సొంత వైద్యం చేసుకుంటూ ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారన్నారు. మూఢనమ్మకాలు దూరం చేయడంతో పాటు విద్యార్థుల్లో సైన్స్ పరిజ్ఞానం పెంచేలా జనవిజ్ఞాన వేదిక నిర్వహించిన సైన్స్ టాలెంట్ టెస్టు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. పరీక్షల్లో గెలిచిన ఓడిన విద్యార్థుల్లో మాత్రం సైన్స్ పరిజ్ఞానం ఉండిపోతుందన్నారు. విద్యార్థులు కూడా మొబైల్ వదిలి చదువుతో పాటు ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తు ఉన్నతంగా రాణించాలని ఆకాక్షించారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త మౌనిష్‌రెడ్డి, జన విజ్ఞాన వేదిక అధ్యక్షుడు ఉమాకాంత్, రాష్ట్ర కార్యదర్శి రవీందర్‌రెడ్డి, సంతోష్, నాగరాజు, లింగారెడ్డి పాల్గొన్నారు.

యోగాతో అనేక దీర్ఘకాలిక వ్యాధులు నయం

- రిమ్స్‌లో యోగ సెంటర్ ప్రారంభించిన కలెక్టర్



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

యోగాతో అనేక దీర్ఘకాలిక వ్యాధులు నయం అవడంతో పాటు ఆరోగ్యంగా ఉంటామని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. గురువారం ఆయూష్ ఆధ్వర్యంలో రిమ్స్‌లో ఏర్పాటు చేసిన యోగ సెంటర్‌ను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా యోగ శిక్షకులు చేసిన ఆసానాలను తిలకించారు. వెల్నెస్ సెంటర్‌లో ప్రతి ఒక్కరికి యోగ నేర్పించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ భారతదేశం నుంచి పుట్టిన ప్రచీన యోగ నేడు ప్రపంచ దేశాల్లో వ్యాపించిందన్నారు. నేడు ప్రపంచ దేశాలు దాన్ని అనుసరిస్తు మనం మాత్రం దాన్ని పట్టించుకోవడం లేదన్నారు. గర్భిణులు నిత్యం యోగ చేస్తే సాదరణ ప్రసవాలు జరిగే అవకాశాలున్నాయన్నారు. ఆయూష్‌లో 22 యోగ శిక్షకులున్నారని, వారికి 130 స్కూళ్లు ఉన్నాయని, వాటిలో వారంలో ఒక రోజు విద్యార్థులకు యోగ నేర్పించాలని సూచించారు. గతంలో ఆయూష్ భవనంలో మౌళిక వసతుల కల్పనకు నిధులు వెచ్చించామన్నారు. భవిష్యత్తు ఎలాంటి అవసరాలున్న వాటిని పూర్తి చేసేలా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, డీఎంహెచ్ఓ డాక్టర్ నరేందర్, ఆయూష్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ వాణి, ఆర్ఎంఓ డాక్టర్ తొడసం చందు, జిల్లా మలేరియ అధికారి శ్రీకాంత్, వైద్యులు సందీప్ పవార్, వెంకట్‌రెడ్డి, సందీప్ జాదవ్, ఆయూష్ సిబ్బంది పాల్గొన్నారు.



ఆస్పత్రి నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలి



నవతెలంగాణ-ముథోల్

నియోజకవర్గ కేంద్రమైన ముథోల్ ప్రభుత్వాస్పత్రి నూతన భవన నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని ముథోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి గురువారం హైదరాబాద్ సెక్రటేరియట్‌లో రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కలిసి విన్నవించారు. ముథోల్‌లో ఆస్పత్రి నూతన భవన నిర్మాణానికి పనులు త్వరితగతిలో పూర్తి చేయాలని ఆదేశాలు ఇవ్వాలని మంత్రిని కోరారు. దీనికి కావాల్సిన నిధులు కూడా మంజూరు చేయాలని మంత్రిని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించిన్నట్టు ఆయన తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఆశ్రమ విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ-నార్నూర్

మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ బాలికలు ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినులు ఇటీవల నిర్వహించిన జిల్లాస్థాయి పోటీలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ సబ్ జూనియర్ మీట్‌కు ఎంపికైనట్లు గురువారం ప్రధానోపాధ్యాయుడు జాదవ్ విఠల్, పీడీ ఆడే విశ్వనాథ్ తెలిపారు. వివిధ పోటీలో ఎంపికైన విద్యార్థినులు ఆత్రం సుజాత, ప్రియాంక, స్వాతి, మహేశ్వరి, దివ్యను పాఠశాలలో సిబ్బంది శాలువాతో సన్మానించారు. మున్ముందు మరింత ప్రతిభను కనబర్చాలని కోరారు. సన్మాన కార్యక్రమంలో వార్డెన్ వనిత, సిబ్బంది నిలయ, రాజేశ్వర్, వసంత్, శంకర్, సూరత్ సింగ్ ఉన్నారు.

విలేకరిని పరామర్శించిన జాన్సన్ నాయక్

నవతెలంగాణ-కడెం



మండలంలోని పెద్ద బెల్లాల్‌కు చెందిన నమస్తే తెలంగాణ విలేకరి రాజేందర్ ఇటీవల బైక్ యాక్సిడెంట్‌కి గురై చికిత్స తీసుకొని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకొని గురువారం బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ వారిని పరామర్శించి, వారి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షులు నల్ల జీవన్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు రాజేశ్వర్ గౌడ్, కొప్పుల లచ్చన్న, సురేందర్ ఉన్నారు.

3

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

కుమురంభీం ఆసిఫాబాద్

శుక్రవారం | నవంబర్ 29, 2024 | www.navatelangana.com

బెల్లంపల్లి ఏరియాలో క్వాలిటీ జీఎం పర్యటన

నవతెలంగాణ-రెబ్బెన



బెల్లంపల్లి రీజియన్ క్వాలిటీ జీఎం సుశాంతసాహా పర్యటించారు. మొదటిసారిగా ఏరియాకు వచ్చిన సందర్భంగా బెల్లంపల్లి ఏరియా జీఎం ఎం.శ్రీనివాస్ అధికారులతో కలిసి ఆయనను సన్మానించారు. అంతకు ముందు ఆయన ఖైరగూడ ఓసీ, గోలేటి సీహెచ్‌పీని సందర్శించారు. బొగ్గు నాణ్యతపై సిబ్బందికి మార్గనిర్దేశం చేశారు. నాణ్యమైన బొగ్గును వినియోగదారులకు అందించాలని, నాణ్యత విషయంలో సంస్థ తీసుకుంటున్న జాగ్రత్తలను ఉద్యోగులకు వివరించారు. కార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం కె.రాజమల్లు, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ ఉమాకాంత్, డీజీఎం(ఐఈడీ) ఉజ్వల్ కుమార్ బెహరా, క్వాలిటీ ఇన్‌చార్జి గుమాస రవి పాల్గొన్నారు.

జిల్లాలో బాలల చలనచిత్రాల ప్రత్యేక ప్రదర్శన

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలోని సినిమా థియేటర్లలో బాలల చలనచిత్రాల ప్రత్యేక ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హోం శాఖ, సినీ గ్లో, చిల్డ్రన్స్ ఫిల్మ్ సొసైటీ హైదరాబాద్ ఆధ్వర్యంలో జిల్లాలోని సినిమా థియేటర్లలో బాలల చిత్రాలను ఉదయం 9 నుండి 11 గంటల వరకు ప్రత్యేకంగా ప్రదర్శించడం జరుగుతుందని, రానున్న సెప్టెంబర్ 31వరకు పాఠశాలకు వెళ్లే బాలలకు ప్రదర్శించడం జరుగుతుందని తెలిపారు. ఎగిసే తారాజువ్వలు, జురాసిక్ వరల్డ్, యాక్షన్ కిడ్స్, గాడ్జిల్లా-కింగ్, ప్రయాణం-2, ఆత్రేయ ఇతర చిత్రాలు ప్రదర్శిస్తారన్నారు. ఒక్కో టికెట్ ధర పట్టణ ప్రాంతాల్లో విద్యార్థికి రూ.30 , గ్రామీణ ప్రాంతాలలో విద్యార్థికి రూ.25 నిర్ణయించడం జరిగిందని, పాఠశాలల నిర్వాహకులు విద్యార్థులను థియేటర్‌లకు చేర్చేందుకు వీలుగా సమయానుసారంగా కార్యచరణ రూపొందించుకోవాలని, చిత్రాల ప్రదర్శన తేదీలను పాఠశాలల యాజమాన్యాలకు కనీసం 3 రోజుల ముందుగా తెలియజేయాలని, ఒక్కొక్క ప్రదర్శనకు థియేటర్ ఇన్సిడెంటల్ ఛార్జీలు రూ.1000, సిబ్బంది బత్తా రూ.500 చెల్లించడం జరుగుతుందని, జిల్లాలోని థియేటర్ల నిర్వాహకులు బాలల చిత్రాలను ప్రదర్శించడానికి తమ సహకారాన్ని అందించాలన్నారు.

నేటి తరానికి పూలే ఆదర్శప్రాయుడు

- వివిధ సంఘాల నాయకులు
- జిల్లాలో 134 వర్ధంతి వేడుకలు



ఆసిఫాబాద్

నవ తెలంగాణ-ఆసిఫాబాద్

నేటి తరానికి మహాత్మ జ్యోతిబాపూలే ఆదర్శప్రాయుడని వివిధ సంఘాల నాయకులు అభిప్రాయపడ్డారు. మహాత్మ జ్యోతి పూలే 134వ వర్ధంతిని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని ఆదిలాబాద్ చౌరస్తా వద్ద గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ థామస్ పెయిన్ 1791లో రాసిన 'మానవ హక్కులు' పుస్తకం, అమెరికా అధ్యక్షుడు జార్జ్ వాషింగ్టన్ జీవిత చరిత్రను చదివి, ఫ్రెంచి విప్లవం గురించి అధ్యయనం చేసి ఎంతో ప్రభావితులయ్యారన్నారు. స్త్రీ స్వార్థరహితంగా తల్లి హృదయంతో అందర్నీ సంరక్షిస్తుందని. స్త్రీ బలహీనురాలు కావడం వల్ల పురుషుడు స్వార్థపరుడై స్త్రీలను అణచిపెడుతూ తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తూ రావడం వల్ల సమాజం ఇలా దుర్మార్గంగా, స్వార్థపూరితంగా మారిందని గుర్తించి ఆ రోజుల్లో స్త్రీల మహోన్నత కృషిని, మహనీయ సాంస్కృతిని పెంపొందించడానికి కృషి చేశారన్నారు. స్త్రీలకు సమాజంలో సమాన పాత్ర ఇవ్వడంలో జ్యోతి బాపులే కృషి వెలకట్టలేనిదన్నారు. మహిళల ఆత్మగౌరవం పెంపొందించే విధంగా మహిళా విద్యకు పునాది వేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ రూప్నర్ రమేష్, బీసీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వైరాగడే మారుతి పటేల్, ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు రేగుంట కేశవ్, మాలి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నమోసి శంకర్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గుడిసెల కార్తీక్, నాయకులు అదే బాబురావు, మైనార్టీ సంఘం నాయకులు హసద్, గుర్నులే మారుతి, సండే సోము, అదే వినోద్, మోహన్, విశ్వనాథ్, రామచందర్ పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో..

బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతిలో మాజీ ఎంపీపీ మల్లికార్జున యాదవ్, అసెంబ్లీ ఇన్‌చార్జి విజయ్, అసెంబ్లీ కన్వీనర్ సొల్లు లక్ష్మి, వైస్ ఎంపీపీ మంగ పెంటయ్య, నాయకులు పాల్గొన్నారు.

కౌటాల : మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతిని పురస్కరించుకుని బస్టాండ్ ఆవరణలో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద వర్ధంతిని నిర్వహించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదే వసంత్ రావ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సామాజిక ఉద్యమ పితామహుడు మహాత్ముని బిరుదు పొందిన మహనీయుడని కొనియాడారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదే నాందేవ్, కొట్రాంగే భీంరావ్, పోలిట్ బ్యూరో సభ్యులు, నీకోడే గంగారాం, మండల అధ్యక్షులు సెండే నాందెవ్, మండల ఉపాధ్యక్షులు,సెండే ముక్తేశ్వర్, మండల యూత్ అధ్యక్షులు ఆదే శ్రీనివాస్, వివిధ పార్టీల నాయకులు బండి రాజేంద్ గౌడ్, సురేష్, మిథున్ కవిరాజు, ఆనంద్, ఎడ్ల శంకర్ పాల్గొన్నారు.

వాంకిడి : బహుజన మహా పురుషుల ఆశయసాధన కోసం యువతరం ముందుకు రావాలని మాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుర్నాలే నారాయణ, భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు అశోక్ మహల్కార్ అన్నారు. గురువారం మండలకేంద్రంలోని జ్యోతిబాపూలే చౌరస్తాలో గల జేత్వాన్ బుద్ధవిహార్‌లో వేరువేరుగా మహాత్మా జ్యోతిబాపూలే 134వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. పూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సమాజ్ క్రాంతి ఆగాడి రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం తిరుపతి, ఎస్ఐ ప్రశాంత్, తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి మారుతి, మాలీ సంఘం డివిజన్ అధ్యక్షుడు మెంగాజీ, మండలాధ్యక్షుడు వడాయి బాపురావు, భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా ఆర్గనైజర్ ఉప్రె విజయ్, మండలాధ్యక్షుడు జైరాం, మాజీ మండలాధ్యక్షుడు కిషన్, మాజీ సింగల్‌విండో చైర్మన్ దాదాజీ, బౌద్ధ సంఘం నాయకులు విలాస్, మహాత్మే రాజేంద్రప్రసాద్, పాండూజీ, రమాబాయి మహిళా మండలి అధ్యక్షురాలు గంగుబాయి, యువకులు పాల్గొన్నారు.

చింతలమానేపల్లి : మండలంలోని డబ్బా, బారెగూడ గ్రామంలో మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి వేడుకలను పురస్కరించుకుని ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాలి సంఘం మండల అధ్యక్షులు నికోడే బాపురావు, గ్రామ అధ్యక్షులు గుర్లె శ్రీనివాస్ మాట్లాడుతూ సామాజిక ఉద్యమ పితామహుడు మహాత్మ జ్యోతిబాపూలే అని కొనియాడారు. కార్యక్రమంలో మాలీ సంక్షేమ సంఘం నాయకులు, యువజన సంఘం నాయకులు, యువకులు పాల్గొన్నారు.

కెరమెరి : మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయ సాధన కోసం కృషి చేయాలని మాలీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు కావుడే తులసిరాం అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతిని మాలీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాలీ సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి లెన్గురే బాలాజీ, మాజీ మండల అధ్యక్షుడు వాడై సుభాష్, నాయకులు సెండే నారాయణ్, కొట్రంగే తిరుపతి, వాడై దేవేందర్, శ్యాంరావు, వాడై సుధాకర్, బిక్కు, నాగు పాల్గొన్నారు.



వాంకిడి

సిర్పూర్(టి) : మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతిని పురస్కరించుకుని బస్టాండ్ ఎదురుగా ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జెండా ఎగరావేశారు. కార్యక్రమంలో మాలీ సంఘం మండల కార్యదర్శి వడాయి రవి, సభ్యులు పరమేశ్వర్, సెండే చెంద్రు, భీంరావు, సెండే బాబాజీ, మండోరే బిక్కు, ఫాండు, గుర్నాలే శ్యాంజీ, పోశం, అంబేద్కర్ మండల సంఘం అధ్యక్షుడు నగరాడే రాజు, మానపల్లి ప్రభాకర్, చౌదరి తిరుపతి, ఉపాధ్యక్షుడు శంకర్, పాల్గొన్నారు.

బెజ్జూర్ : మహాత్మ జ్యోతిబాపూలే 134గా వర్ధంతి సందర్భంగా గురువారం మండల కేంద్రంలో మాలీ సంఘం నాయకులు కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మాలీ సంఘం నాయకులు సురేష్, అశోక్, బాబురావు, తిరుపతి, లక్ష్మణ్ పాల్గొన్నారు.



కెరమెరి

తీరు మారకుంటే చర్యలు తప్పవు

- అదనపు కలెక్టర్ దిపక్ తివారీ



నవతెలంగాణ-కౌటాల

ప్రభుత్వం ఆశ్రమ పాఠశాలు, హాస్టళ్ల లో మెరుగైన విద్యా భోధన, నాణ్యమైన భోజనం అందించేందుకు ఆదేశాలు జారీ చేసిందని, అందులో భాగంగా అన్ని హాస్టళ్లకు ప్రత్యేక అధికారులను నియమించినట్లు అదనపు కలెక్టర్ దీపక్ తివారీ అన్నారు. విద్యార్థులకు సమస్యలు లేకుండా చూసేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని, అవసరమైన ప్రతిపాదనలు పంపాలని ఆయన ఏటీడీఓ హుస్సేన్, ఎంపీడీఓ కోట ప్రసాద్‌ను ఆదేశించారు. అనంతరం కౌటాల పీహెచ్‌సీని తనిఖీ చేశారు. టీటీ సహా యాంటీ రెబిస్, యాంటీ వెనమ్ ఇంజెక్షన్‌లు అందుబాటులో లేని విషయంపై వెంటనే జిల్లా కేంద్రం నుంచి తెప్పించాలని డాక్టర్ సుంకన్నను ఆదేశించారు. ఈ సందర్భంగా మోగడ్ ధగడ్‌లో కనీస ప్రమాణాలు లేకుండా ఉన్న పరిస్థితి కనిపించింది. ఇప్పటివరకు యూనిఫాంలు, రగ్గులు అందలేదని గుర్తించారు. కుళ్లిన ఆలుగడ్డలు కోడి గుడ్లు కనిపించాయి. ఉపాధ్యాయులు, నిర్వాహకులు నిర్లక్ష్యంగా వ్యవహిరస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. వసతిగృహంలోని పిల్లలను సొంత పిల్లల చూసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేసి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.

ఆదివాసులపై అక్రమ కేసులను ఎత్తివేయాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జైనూర్ సంఘటనలో ఆదివాసులపై అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని లేదంటే జైల్ బరో కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు కోవా విజయ్ హెచ్చరించారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జైనూర్ ఘటనపై ముఖ్యమంత్రి తన వైఖరి వెల్లడించాలన్నారు. ఆదివాసుల డిమాండ్లను పరిష్కరించకుంటే ఉద్యమం తీవ్రతరం చేస్తామన్నారు. తమను చిన్న చూపు ధోరణితో చూడడం సరికాదని, ఓపిక నశిస్తే దేనికైనా వెనకాడమన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెందోర్ మారుతి, జిల్లా నాయకులు తొడసం భాస్కర్, సోయం సంజీవ్, చాహకటి అరుణ్ కుమార్, సిడాం భీంరావ్ పాల్గొన్నారు.

అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి



నవతెలంగాణ-కౌటాల

జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్కపై సిర్పూర్ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని ఆదివాసీ కొలవార్ జిల్లా అధ్యక్షులు డబ్బా బాపు అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు జిల్లా ఇన్‌చార్జి మంత్రి ధనసరి సీతక్క రాజీనామా చెయాలని అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. గెలిచినప్పటి నుండి నియోజకవర్గంలో కనపడటం లేదన్నారు. సీతక్క ఒక ఆదివాసీ మహిళ మంత్రి అని ఓర్వలేక ఇలాంటి వాఖ్యలు చేస్తున్నారన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే ఊరుకోమని ఆదివాసుల ఐక్యత ఏంటో చూపిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆదివాసీ కొలావర్ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు కుర్మా రాజు, మండల ఉపాధ్యక్షులు అల్లకొండ నాగేష్, డబ్బా గోపాల్, ఎడ్ల కార్తీక్, నాయిని రాజన్న, కౌటల మాజీ ఉప సర్పంచ్ పసునూరి తిరుపతి, రవీందర్ గౌడ్, అజ్మత్ ఆలీ ఉన్నారు.

దివ్యాంగులకు క్రీడా పోటీలు

నవతెలంగాణ-రెబ్బెన

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా డిసెంబర్ 3న గోలేటిలోని సీఈఆర్ క్లబ్‌లో దివ్యాంగ చిన్నారులకు క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు అధికార ప్రతినిధి రెడ్డిమల్ల తిరుపతి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుండి వివిధ క్రీడా పోటీలు మధ్యాహ్నం వేడుకలు నిర్వహించనున్నారు. సమీప గ్రామాల్లోని చిన్నారులు, స్కూల్‌లలో చదివే చిన్నారులను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వేడుకలకు హాజరయ్యేలా చూడాలని కోరారు.

డిసెంబర్ 5లోపు పది పరీక్షలు ఫీజు చెల్లించాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో రెగ్యులర్ ఓపెన్ ఎస్ఎస్‌సీ చదువుతు వచ్చే మార్చిలో పరీక్షలు రాయనున్న విద్యార్థులు తమ పరీక్ష ఫీజులను డిసెంబర్ 5లోపు చెల్లించాలని జిల్లా విద్యాధికారి యాదయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అపరాధ రుసుము రూజ50తో డిసెంబర్ 12 లోపు, అపరాధ రుసుము రూ.200లతో డిసెంబర్ 19లోపు, అపరాధ రుసుము రూ.500తో డిసెంబర్ 30లోపు చెల్లించాలన్నారు. ఇతర వివరాలకు ఆయా పాఠశాలలను సంప్రదించాలన్నారు.

డాటా ఎంట్రీ సక్రమంగా నిర్వహించాలి

నవతెలంగాణ-సిర్పూర్(టి)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేను మండలంలోని 16 గ్రామ పంచాయతీలో నిర్వహించగా 9237 కుటుంబాలను వివరాలు సేకరించడం జరిగిందని ఆన్‌లైన్‌లో ఆ వివరాలు నమోదు చేస్తున్నామని ఎంపీడీఓ సత్యనారాయణ అన్నారు. గురువారం మండల కేంద్రంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల కాగజ్‌నగర్ గురుకుల విద్యాలయంలో ఏర్పాటు చేసిన డాటా ఎంట్రీ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్యూమనేటర్ డాటా ఎంట్రీ సిబ్బందికి కుటుంబ వివరాలు సేకరించిన విధంగా ప్రశాంతంగా తప్పులు లేకుండా నమోదు చేయాలన్నారు. వచ్చే నెల ఒకటో తారీకులోపు చేయాలని సూచించారు. మండలంలో 9237 కుటుంబ వివరాలున్నాయని నేటి వరకు 3032 కుటుంబ వివరాలు నమోదు చేసినట్టు తెలిపారు.



విద్యార్థులకు పౌష్టిక భోజనం అందించాలి

ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని ఎంపీడీఓ సత్యనారాయణ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల కాగజ్‌నగర్ గురుకుల విద్యాలయంలో విద్యార్థులతో కలిసి భోజనం చేసి వసతి గృహంలోని వసతులు, భోజనం, సమస్యల గురించి విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్యలున్న ఉపాధ్యాయులు, సిబ్బందికి తెలియజేయాలన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు.

ఆశ్రమ పాఠశాల తనిఖీ



నవతెలంగాణ-పెంచికల్‌పేట్

మండలంలోని ఎల్లూరు ఆశ్రమ పాఠశాలను తహసీల్దార్ వెంకటేశ్వరరావు, ఎంపీడీఓ అల్బర్ట్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో రికార్డులను తనిఖీ చేసినంతరం స్టోర్ రూమ్‌లోని వస్తువులను, కూరగాయలు, వంటగదిని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని, పరిశుభ్రతను పాటించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపాల్ రెడ్డికి సూచించారు. వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. పాఠశాలలో మరుగుదొడ్లను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలని, పాఠశాలలో సోలార్ వాటర్ హీటర్ చెడిపోయినట్లు ఎంపీడీఓ దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చంద్రయ్య, ఉపాధ్యాయులు తిరుపతి, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలోని ప్రజల ఆరోగ్యంపై వైద్యులు, సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. గురువారం అదనపు కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాంతో కలిసి జిల్లాలోని పీహెచ్‌సీ వైద్యులు, సూపర్‌వైజర్లు, ఆరోగ్య కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రులు, పీహెచ్‌సీలకు వచ్చే ప్రజల ఆరోగ్యంపై వైద్యులు, సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని, విధుల పట్ల సమయపాలన పాటించాలని తెలిపారు. తమ పరిధిలోని గర్భం దాల్చిన మహిళల వివరాలు నమోదు చేయాలన్నారు. సమయానుసారంగా నిర్వహించాల్సిన పరీక్షలు చేయించాలని అవసరమైతే మందులు, పోషకాహారం అందించాలన్నారు. రక్తహీనతతో బాధపడే గర్భిణులు, బాలింతలకు సకాలంలో వైద్య సహాయం అందించాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో వైద్య సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించాలని, జిల్లాలో క్షయ, కుష్టు, మలేరియా, ఫైలేరియా వంటి వ్యాధులు విస్తరించకుండా నిరోధించేందుకు వైద్యులు అధికారుల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఇమ్యూనైజేషన్ ప్రక్రియ నిరంతరంగా కొనసాగించాలని, వైద్య శాఖలోని క్రింది స్థాయి సిబ్బంది పూర్తి స్థాయిలో నియమించడం జరిగిందని వివరించారు. ప్రసవాలు ఆస్పత్రులలో జరిగే విధంగా ఆరోగ్య, ఆశా కార్యకర్తలు ప్రతి ఇంటికెళ్లి అవగాహన కల్పించాలని సూచించారు. ప్రధానమంత్రి జన్‌మన్ పథకం కింద పీవీటీజీ గ్రామాలలో ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేశామన్నారు. వైద్యులు అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవలు అందించాలని, ప్రతి ఆస్పత్రిలో అవసరమైన మందులు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారీగా వైద్య సిబ్బంది సమావేశం ఏర్పాటు చేసుకొని సమీక్షలు నిర్వహించుకోవాలని అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా ఆస్పత్రి పర్యవేక్షకులు డా.ప్రవీణ్ రెడ్డి, సంబంధిత శాఖ పాల్గొన్నారు.

రెండో ఏఎన్ఎం పోస్టులు పెంచాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

డిసెంబర్ 29న నిర్వహించే రెండవ ఏఎన్ఎం పోస్టులను ఐదు వేలకు పెంచాలని ఏఎన్ఎంలకు చదివేందుకు ప్రత్యేక సెలవులు మంజూరు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ డిమాండ్ చేశారు. ఏఎన్ఎంలతో కలిసి జిల్లా వైద్యాధికారి సీతారాం నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్‌లో నిర్వహించే రెండవ ఏఎన్ఎం పోస్టులను 1930 నుండి 5000 పెంచాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రస్తుతం పని చేస్తున్న ఏఎన్ఎంలకు డిసెంబర్ 2 నుంచి 28 వరకు పరీక్షకు చదవడానికి ప్రత్యేక సెలవులు మంజూరు చేయాలని కోరారు. 20 సంవత్సరాల నుండి చాలీచాలని వేతనాలతో ఏఎన్ఎంలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కరోనా సమయంలో ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పనిచేశారని గుర్తు చేశారు. న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు దివాకర్, ఏఎన్ఎం యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సంతోషి, ప్రధాన కార్యదర్శ పుణ్యవతి, నాయకులు రజని, సునీత, భాగ్య, బుజ్జి పాల్గొన్నారు.

ఆరు అబద్ధాలుగా మిగిలిన కాంగ్రెస్ గ్యారంటీలు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు ఆరు అబద్దాలుగా మారాయని బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ అన్నారు. జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాజీ ఎంపీపీ మల్లికార్జున్, జిల్లా కన్వీనర్ సొల్లు లక్ష్మి, ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి విజయ్‌తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ 11 నెలల్లో ప్రజలకు ఇచ్చిన ఏ హామీ నెరవేర్చలేదన్నారు. క్షేత్రస్థాయిలో బీజేపీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. గ్రామగ్రామన కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను తెలియజేయాలన్నారు. స్థానిక సంస్థల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రతినిధి కేసరి అంజన్న గౌడు, వైస్ ప్రెసిడెంట్ విశాల్, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మాటూరి జయరాజ్, వైస్ ఎంపీపీ మంగ పెంటయ్య, కెరమెరి, సిర్పూర్, లింగాపూర్ మండలాల అధ్యక్షులు వేణు, శంభు, రమేష్ పాల్గొన్నారు.



రేపు జిల్లా కేంద్రంలో జాబ్ మేళా

నవతెలంగాణ-ఆసిఫాబాద్

టాస్క్ జిల్లా శాఖ సహకారంతో ఉపాధి కల్పన శాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలో నిరుద్యోగ యువతకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి రవికృష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జొమాటోలో డెలివరీ బాయ్స్‌గా చేరడానికి 200 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, 18 సంవత్సరాలు నిండిన ఏ అర్హత ఉన్న వ్యక్తి అయినా అర్హుడేనని, ఇతర వివరాలకు 8008463051, 9110368501 నెంబర్లను సంప్రదించాలన్నారు.

నవతెలంగాణ

4

మంచిర్యాల

శుక్రవారం | నవంబర్ 29, 2024 | www.navatelangana.com

రేపు సీనియర్స్ జిల్లా స్థాయి కబడ్డీ మహిళల ఎంపిక పోటీలు

నవతెలంగాణ-నస్పూర్

జిల్లాస్థాయి సీనియర్స్ కబడ్డీ మహిళల ఎంపిక పోటీలు నవంబర్ 30వ తేదీ శనివారం శ్రీరాంపూర్ కాలనీ ప్రగతి స్టేడియంలో నిర్వహించనున్నట్టు స్టేట్ ఈసీ మెంబర్స్ కార్తీక్, రామ్ చందర్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పోటీలలో ఎంపికైన వారు డిసెంబర్ 7 నుండి 10వ తేదీ వరకు హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో 71వ రాష్ట్రస్థాయి మహిళల కబడ్డీ ఎంపిక పోటీలకు జిల్లా జట్టు ప్రాతినిధ్యం వహిస్తుందని పేర్కొన్నారు. ఆసక్తి గల కబడ్డీ క్రీడాకారులు ఆధార్ కార్డు ఒక ఫోటో రిజిస్ట్రేషన్ ఫీజు రూ.100 తీసుకొని ఉదయం10 గంటలకు పీఈటీ సదానందంకు రిపోర్ట్ చేయాలని తెలిపారు. ఏదైనా సమాచారం కొరకు మొబైల్ 9849124856 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

వడ్ల కనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-లక్షెట్టిపేట



మండలంలోని రంగపేటలో ఐకేపీ ఆధ్వర్యంలో వడ్ల కనుగోలు కేంద్రాన్ని గురువారం ఏఎంసీ డైరెక్టర్ పోల్సాని రవీందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో రైతులు తమ ధాన్యాన్ని విక్రయించి నాణ్యమైన మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు, సంఘ మహిళా సభ్యులు, హమాలీ సభ్యులు పాల్గొన్నారు.

రొట్టెపల్లి గుట్ట ప్రాంత భూములు ఇవ్వడాన్ని నిలిపివేయాలి



నవతెలంగాణ-కాసిపేట

మండలంలోని రొట్టెపల్లి గ్రామ పంచాయతీలోని ఏజన్సీ ప్రాంతమైన గుట్ట ప్రాంత భూములను ఎలాంటి అనుమతులు లేకుండా ఓరియంట్ సిమెంట్ కంపెనీ కోసం అటవీ శాఖకు ఇవ్వడాన్ని వెంటనే నిలిపి వేయాలని ఆదివాసీ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయ అధికారులకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆదివాసీ సంఘాల నాయకులు మాట్లాడారు. దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీ నాలుగో ప్లాంట్ ఏర్పాటు కోసం గట్రామ్పల్లి ప్రాంతంలోని అటవీ శాఖకు చెందిన భూమిని తీసుకున్నారని, ఆ భూమికి బదులుగా ఇచ్చేందుకు కంపెనీకి ఎటువంటి సంబంధం లేని ప్రాంతమైన రొట్టెపల్లిలోని గుట్ట ప్రాంత భూములను దొంగ చాటున ఏజన్సీ ప్రాంత హక్కులను కాలరాస్తూ గ్రామ సభలు లేకుండా, ఎలాంటి అనుమతులు లేకుండా ఈ ప్రాంత భూములను అటవీ శాఖకు ఇచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఈ భూములను ఇస్తే ఇక్కడి ఆదివాసీ గిరిజనులకు తీవ్ర సమస్యలు ఎదురవుతాయని, కంపెనీ కోసం ఆలోచించకుండా ప్రజల కోసం ఆలోచించి ఏజన్సీ ప్రాంత హక్కులను కాపాడుతూ ఎలాంటి అనుమతులు జారీ చేయకుండా ఈ ప్రాంత భూములను ఓరియంట్ కంపెనీ కోసం అటవీ శాఖకు అప్పగించకుండా నిలిపి వేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ప్రస్తుతం దొంగ చాటున గుట్ట ప్రాంతంలో వేసిన హద్దు రాళ్లను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కుమురంభీం యువజన సంఘం అధ్యక్షుడు పెంద్రం హన్మంతు, తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి ఆడె జంగు, ఆదివాసీ విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి వెడ్మ కిషన్, తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి కనక రాజు, మండల అధ్యక్షుడు సంద్ర బాపు, ప్రచార కార్యదర్శి కుర్సింగ తిరుపతి, గ్రామ పటేల్లు గణపతి, భగవంత్రావు, టేకం భీము, చిక్రం రాందాస్, సిడం శంకర్ పాల్గొన్నారు.

ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్‌కు ఎంపికైన ఉపాధ్యాయుడికి సన్మానం



నవతెలంగాణ-కాసిపేట

మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ ఉపాధ్యాయుడు జాడి ప్రవీణ్ ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్‌కు ఎంపికైన సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. మోడల్ స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అస్సాంలో జరిగే ఇండియా సైన్స్ ఫెస్టివల్‌కు ఎంపికైన సందర్భంగా శాలువాలతో సత్కరించారు. మండలం నుంచి ఎంపిక కావడం గర్వకారణమని మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్ హర్షం వ్యక్తం చేశారు. ముందుగా మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీలు, ఉపాధ్యాయులు, మాజీ జడ్పీటీసీ రౌతు సత్తయ్య, కాంగ్రెస్ మండల కార్యదర్శి మైదం రమేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గోలేటి స్వామి, నాయకులు రేషవేణి ఓదెలు, తోగిటి రామ్మూర్తి, వెంకన్న, రేషవేణి స్వామి పాల్గొన్నారు.

రోటిగూడెంలో గుండెపోటుతో పదేళ్ల బాలిక మృతి

నవతెలంగాణ-జన్నారం

గుండెపోటుతో పదేళ్ల బాలిక మృతి చెందిన సంఘటన మండలంలోని రోటిగూడెం గ్రామంలో జరిగింది. ఆ గ్రామానికి చెందిన దిగుట్ల నాగరాజు-అనూష దంపతుల కుమార్తె దిగుట్ల సమన్విత(10)కు గురువారం హఠాత్తుగా గుండెపోటు రావడంతో మృతి చెందిందని గ్రామస్తులు తెలిపారు. ఆ చిన్నారి మండల కేంద్రంలోనిహై స్కూల్లో చదువుతోంది. చిన్న వయసులో సమన్విత గుండెపోటుతో మృతి చెందడం గ్రామంలో తీవ్ర విషాదం నింపింది.

కేజీబీవీ సిబ్బందికి మినిమం టైం స్కేల్ ఇవ్వాలి

నవతెలంగాణ-తాండూరు



కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు(కేజీబీవీ) సిబ్బందికి, సర్వశిక్షా ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీఎస్‌యూటీఎఫ్) ఆధ్వర్యంలో గురువారం నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. రాష్ట్ర వ్యాప్త దశలవారి పోరాటంలో భాగంగా ఇచ్చిన పిలుపుమేరకు కేజీబీవీ తాండూర్ పాఠశాలలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎస్‌యూటీఎఫ్ కేజీబీవి రాష్ట్ర కార్యదర్శి సుమన చైతన్య కేజీబీవీ ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ కేజీబీవీ ఉద్యోగ, ఉపాధ్యాయులతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెట్టిచాకిరి చేయిస్తున్నాయని, కనీస వేతనాలను అమలు చేయడం లేదని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కేజీబీవీలో పని చేస్తున్న స్పెషల్ ఆఫీసర్ నుండి వర్కర్స్ వరకు పని చేస్తున్న ఉద్యోగులకు, సర్వశిక్షా ఉద్యోగులకు కనీస వేతనాన్ని మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా అన్ని రకాల సెలవులు వర్తింప చేయాలని, కేజీబీవీ సిబ్బందికి కూడా హెల్త్ కార్డ్ ఇవ్వాలని,స్పెషల్ ఆఫీసర్ పోస్టును ప్రిన్సిపాల్‌గా మార్చాలని, పీఈటీ పోస్టును ఫిజికల్ డైరెక్టర్‌గా మార్చాలని, ప్రతి పాఠశాలకు కేర్ టేకర్‌ను నియమించాలని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ కవిత, బోధన మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

సింగరేణి కార్మికుల సొంతింటి కల సాకారం చేయాలి



నవతెలంగాణ-మందమర్రి

సింగరేణి కార్మికుల సొంతింటి కల సాకారం చేయాలని ఐఎన్‌టీయూసీ సెక్రెటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ అన్నారు. గురువారం ఐటీ పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రెవెన్యూ, గృహ నిర్మాణం, పౌర సరఫరాల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి కోరారు. 30, 40 ఏళ్లు సింగరేణికి తమ అమూల్యమైన సేవలను అందించి రిటైర్డ్ అవుతున్న ఉద్యోగికి కనీసం ఉండడానికి సొంత ఇల్లు కూడా ఉండడం లేదన్నారు. తన రక్తాన్ని చెమటగా మార్చి దేశానికి, రాష్ట్రానికి వెలుగునిస్తున్న సింగరేణి కార్మికుడికి వృద్ధాప్యంలో సొంత ఇల్లు లేకపోవడం వలన తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. రిటైర్మెంట్ తర్వాత వచ్చిన డబ్బులు వారి పిల్లల పెళ్లిళ్లకే సరిపోతున్నాయని రాష్ట్ర ప్రజల కోసం ఎన్నో ఉన్నతమైన పథకాలను తీసుకువచ్చి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్న రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కార్మికుల ఇంటి కళను కూడా నిజం చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపాలని అన్నారు. ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ప్రకృతి విరుద్ధంగా పనిచేస్తూ దేశానికి సేవ చేస్తున్న సింగరేణి కార్మికుల సంవత్సర కాలం పనిచేస్తే అందులో కనీసం 3 నెలల జీతం ఇన్కమ్ టాక్స్ రూపంలో కోల్పోవలసి వస్తున్నదని, కోలిండియాలో మాదిరిగా పెర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ మాఫీ చేయాలని కోరారు. గత 10 సంవత్సరాల్లో మెడికల్ అన్ఫిట్ల పేరిట బీఆర్ఎస్ ప్రభుత్వం, అనుబంధ టీబీజీకేఎస్‌లు కార్మికుల రక్తం తాగారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై కార్మికులకు ప్రజలకు పూర్తి నమ్మకం ఉందని మెడికల్ బోర్డుకు దరఖాస్తు చేసుకోవాలంటే 2 సంవత్సరాల మిగులు సర్వీస్ ఉండాలనే నిబంధన ఎత్తివేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత విద్యుత్ ఉత్పత్తిలో దూసుకుపోతున్న సింగరేణికి ఒడిశాలోని నైనిలో కూడా 800 మెగావాట్ల సామర్థ్యం గల 3 సూపర్ సోనిక్ పవర్ ప్లాంట్లను కేటాయించాలని కోరారు.

పూలే ఆశయ సాధనకు కృషి చేద్దాం

నవతెలంగాణ-మంచిర్యాల



సమాజంలోని మెజార్టీ వర్గాల న్యాయమైన హక్కుల కోసం 170 ఏళ్ల క్రితమే సామాజిక న్యాయపోరాటాన్ని కొనసాగించిన మహాత్మా పూలే అందించిన స్పూర్తిని ముందుకు తీసుకెళ్లడానికి అందరూ పాటుపడాలని బీసీ నాయకులు పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో బీసీ భవన్‌లో బీసీ ఐక్యవేదిక అధ్వర్యంలో పూలే 134వ వర్ధంతి సభను నిర్వహించారు. మహాత్మా జ్యోతి భా పూలే చేసిన పోరాటాల కారణంగానే బడుగు బలహీన వర్గాలు సమాజంలో గౌరవ జీవనాన్ని, పదవులను దక్కించుకోగలిగారని బీసీఐక్యవేదిక నాయకులు పేర్కొన్నారు. పూలే ఆశయాన్ని ముందు తీసుకెళ్తేనే ఆయన కోరుకున్న సామాజిక న్యాయం సిద్ధిస్తుందన్నారు. కొందరు స్వార్థపరులు సృష్టించిన కుల వ్యవస్థను నిర్మూలించి సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం దక్కడానికి పూలే దంపతులు నిరంతరం కృషి చేశారని వారు తెలిపారు. కార్యక్రమంలో బీసీ ఐక్య వేదిక జిల్లా కన్వీనర్ వడ్డేపల్లి మనోహర్, సామాజిక న్యాయవేదిక కన్వీనర్ రంగు రాజేశం, బీసీ ఐక్య వేదిక జిల్లా నాయకులు కనుకుంట్ల మల్లయ్య, రిటైర్డ్ ఎంఈఓ శ్రీరామోజు కొండయ్య, బీసీ సబ్ ప్లాన్ సాధన సమితి నాయకులు మోతె రామదాసు, గాండ్ల తిలకేశ్వర సంఘం జిల్లా అధ్యక్షులు బుద్ధి చంద్రమౌళి, పిట్టల రవీందర్, పెద్దొల్ల చంద్రకాంత్, మోర చరణ్ కుమార్, లతీఫ్, రవూఫ్ పాల్గొన్నారు.

జన్నారం : జ్యోతిబాపూలే 134వ వర్ధంతి వేడుకలను మండల బీసీ సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా మండల బీసీ సంఘం అధ్యక్షుడు గూడ అశోక్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, వారి విద్యాభివృద్ధికి కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త మానవతావాది అన్నారు. అంటరానితనం కుల వ్యవస్థ నిర్మూలనతోపాటు మహిళోద్ధరణకు కృషి చేశారని భారత ప్రథమ సామాజిక తత్వవేత్త, సమన్యాయ సత్యశోధకుడు మహాత్మా జ్యోతి పూలే అని కొని ఆడారు. వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని నేటి బీసీ కులాల సమాజం ఆ మార్గంలో పయనించి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందటానికి ప్రయత్నించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం కరీంనగర్ జోన్ కన్వీనర్ కేపి నరసింహులు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కోడూరి చంద్రయ్య, కోకన్వీనర్ కడార్ల నరసయ్య, మంచిర్యాల జిల్లా కన్వీనర్ ఆడెపు లక్ష్మీనారాయణ, కోకన్వీనర్ బాలసాని శ్రీనివాస్ గౌడ్, ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షుడు ఐలవేణిరవి, దోనోజు శ్రీనివాస్, రాగుల కిషన్, రాములు పాల్గొన్నారు.



క్రీడాకారుడికి పోలీసుల చేయూత

నవతెలంగాణ-మందమర్రి

జమ్మూ కాశ్మీర్‌లో ఈ నెల 30 నుంచి జరగనున్న జాతీయ స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థి ఆశిష్‌కు పోలీసులు చేయూత అందించారు. గురువారం సీఐ శశిధర్‌రెడ్డి, ఎస్ఐ రాజశేఖర్ ఆశిష్‌కు క్రీడా సామాగ్రికి అవసరమైన ఆర్థిక సహాయం అందజేశారు. జాతీయ స్థాయి పోటీల్లో రాణించి జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని సూచించారు.

సిరిసిల్ల జిల్లా టీజీఓ ప్రధాన కార్యదర్శిగా జన్నారం వాసి

జన్నారం : తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శిగా జన్నారం మండల కేంద్రానికి చెందిన సయ్యద్ జాబియుల్ల నియమితులయ్యారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన మండల మాజీ కోఆప్షన్ సభ్యుడు పసియుల్లా, ఇతర మైనార్టీ స్థానిక మాజీ జడ్పీటీసీ ఎంపీపీ ఆయనను అభినందించారు. ఇలాంటి ఉన్నతపదవులు ఎన్నో అధిరోహించాలని ఆకాంక్షించారు.

రాజ్యాంగ పరిరక్షణ అందరి ధ్యేయం కావాలి

● సుప్రీంకోర్టు అడ్వకేట్ వడ్లమూరి కృష్ణ స్వరూప్

నవతెలంగాణ-జన్నారం



రాజ్యాంగ పరిరక్షణ అందరి ధ్యేయం కావాలని, సుప్రీంకోర్టు అడ్వకేట్ వడ్లమూరి కృష్ణ స్వరూప్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పీఆర్టీయూ భవన్‌లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి సంఘాల రాష్ట్ర నాయకుడు గవ్వల శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రాజ్యాంగ రక్షణ సదస్సులో పాల్గొని మాట్లాడారు. భారత రాజ్యాంగాన్ని రాయడానికి పడిన కష్టాలు ఎస్సి, ఎస్టీ, బీసీలతో పాటు మహిళలకు కావాల్సిన చట్టాలు రాజీ లేకుండ రాయబడినవనీ, కొన్నిటిని తొలగించాలన్న తొలగించడం జరగదు అని కరాఖండిగా చెప్పిన నేత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు చట్టాలు, విధులు తప్పకుండా పాటించాలన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఆశ్రమ పాఠశాల విద్యార్థులు తోపాటు, ఎస్సి, ఎస్టీ అడ్వకేట్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పసుల రాజలింగం, మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అర్ల రమేష్ నాయకులు జక్కుల సురేష్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కనికరం అశోక్ నేతకాని మహర్ కుల సంఘం మండల అధ్యక్షుడు రత్నం లక్ష్మణ్ ప్రధాన కార్యదర్శి జాడి సుధాకర్ రాష్ట్ర నాయకులు దుర్గం అమృత్ రావు, హెచ్ఎం శివరాజం, హిందీ పండిత్ రాథోడ్ పిరాజీ, లెక్చరర్‌లు కరుణాకర్, సాయికుమార్, దేవేందర్ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

నవతెలంగాణ-జన్నారం

మండలంలోని కామన్‌పల్లి గ్రామానికి చెందిన కామెర దుర్గయ్య, తపాలాపూర్ గ్రామానికి చెందిన చంద్రయ్య కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి భుక్యా జాన్సన్ నాయక్ అన్నారు. గురువారం మృతుల కుటుంబాలను పరామర్శించారు. దుర్గయ్య ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతి చెందారు. చంద్రయ్య తల్లి లచ్చవ్వ ఐదు రోజుల క్రితమే మృతి చెందింది. లచ్చవ్వ కర్మ రోజునే కుమారుడు చంద్రయ్య మృతి చెందడంతో తపాలాపూర్ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఆ పేద కుటుంబాలని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సులువ జనార్ధన్, వైస్ సుతారి వినయ్ కుమార్, మున్వర్ అలీ ఖాన్, భరత్ కుమార్, పొనకల్ మాజీ సర్పంచ్ జక్కు భూమేష్ తిమ్మాపూర్ మాజీ సర్పంచ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు జాడి గంగాధర్, తపాలాపూర్ మాజీ సర్పంచ్ సైనాల తిరుపతి, మాజీ ఉపసర్పంచ్ రాజన్నా పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్‌కు మోడల్ స్కూల్ విద్యార్థులు

నవతెలంగాణ-మందమర్రి

బాలుర ఉన్నత పాఠశాల మంచిర్యాలలో గురువారం నిర్వహించిన జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులు ముగ్గురు రాష్ట్ర స్థాయి టాలెంట్ టెస్ట్‌కు సెలెక్ట్ అయ్యారని ప్రిన్సిపాల్ సారా టాస్నీమ్ తెలిపారు. ఈ విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేసి విద్యార్థులకు ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.

గ్రామాల అభివృద్ధికి ఉపాధి హామీ నిధులు

నవతెలంగాణ-తాండూర్

గ్రామాల అభివృద్ధికి ఉపాధి హామీ నిధులతో అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఎన్ఆర్ఈజీఎస్ బెల్లంపల్లి ఏపీఓ ఎస్తేర్ డేవిడ్ తెలిపారు. గురువారం 2025-26 సంవత్సరంలో ఉపాధి హామీ ద్వారా చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలను నవ తెలంగాణకు వివరించారు. మహిళా శక్తి ఉపాధి భరోసా పథకం కింద కోళ్ల షెడ్లు, పశువుల కొట్టాల నిర్మాణానికి స్వయం సహాయక సంఘ సభ్యుల అభ్యున్నతి కోసం పథకాన్ని ప్రభుత్వం చేపట్టినట్లు వివరించారు. అదేవిధంగా పొలం బాటలు, జలనిధి గ్రామీణ పారిశుధ్యం పథకాల కింద అభివృద్ధి పనులను నిర్వహించేందుకు ప్రణాళికలు చేపట్టినట్లు తెలిపారు. ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగిన రైతులు ల్యాండ్ లెవలింగ్ పనుల మంజూరుకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం పోడు పట్టాలు అందించిన రైతులకు ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. పొలం బాట కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో గ్రావెలింగ్ ఫార్మేషన్ రోడ్ల నిర్మాణానికి అంచనాలు తయారు చేస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ అభివృద్ధిలో భాగంగా వర్మి కంపోస్ట్ పిట్ నాడేపు కంపోస్ట్ మంజూరుకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. 2024-25 సంవత్సరానికి గాను జల నిధి పథకం కింద వ్యవసాయ బావుల నిర్మాణం చేపట్టనున్నట్లు చెప్పారు. గ్రామీణ పారిశుధ్య విభాగంలో వ్యక్తిగత ఇంకుడు గుంతలు కమ్యూనిటీ ఇంకుడు గుంతలు, డ్రైనేజ్ ఎండింగ్ పాయింట్, ఇంకుడు గుంతలు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీ గ్రామపంచాయతీ బిల్డింగుల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. ఫలవనాల పథకంలో పండ్లతోటల పెంపకం నర్సరీల నిర్వహణ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వివరించారు.

వరి కొనుగోలు కేంద్రం తనిఖీ

నవతెలంగాణ-చింతలమనేపల్లి



మండలంలోని రవీంద్రనగర్-1 గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ దీపక్ తివారీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి దాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యాన్ని విక్రయించాలన్నారు. సన్న రకం వరి ధాన్యానికి ప్రభుత్వం రూ.500 బోనస్‌గా చెల్లిస్తుందన్నారు. అధికారులు కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లర్లకు పంపించాలని ఆదేశించారు. ఆయనతో పాటు ఎంపీడీఓ ప్రసాద్, డీసీఓ బిక్కు రాథోడ్, సీసీఈఓ రాజేష్, ఏఈఓ శ్రీనివాస్ ఉన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-ఆసిఫాబాద్



కొద్ది రోజులుగా కలుషిత ఆహారంతో విద్యార్థులు అస్వస్థతకు గురికావడం ప్రభుత్వం ఈ విషయంపై సీరియస్‌గా ఉన్న నేపథ్యంలో కలెక్టర్ వెంకటేష్ ధోత్రే జిల్లా కేంద్రంలోని జనకాపూర్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన సమయంలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను భోజనానికి సంబంధించిన పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని నిర్వాహకులకు సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం వండి వడ్డించకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

వివరాలను స్పష్టంగా నమోదు చేయాలి

- అదనపు కలెక్టర్ దీపక్ తివారీ



నవతెలంగాణ-కౌటాల

ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య ఉపాధి, రాజకీయ, కుల సర్వే ప్రక్రియలో సేకరించిన కుటుంబ సభ్యుల వివరాలను ఆన్‌లైన్ పోర్టల్‌లో ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. గురువారం జిల్లాలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కొనసాగుతున్న సర్వే వివరాల నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేలో సేకరించిన సమాచారాన్ని నమోదు చేయడంలో డాటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ ఇచ్చి ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఆపరేటర్లు ప్రతి రోజు వారికి కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి స్థాయిలో చేయాలని, ఎలాంటి అలసత్వం, నిర్లక్ష్యం వహించకుండా వివరాల నమోదులో శ్రద్ధ వహించాలన్నారు. అనంతరం మండలంలోని సాండ్‌గాం గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ప్రభుత్వం సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు అదనంగా రూ.500 బోనస్ ఇస్తుందని, సన్నరకం, దొడ్డురకం వడ్లను వేర్వేరుగా కొనుగోలు చేయాలని, సన్నరకం ధాన్యాన్ని వ్యవసాయ విస్తరణాధికారులు గుర్తించి ధ్రువపత్రం జారీ చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో తూకం, తేమ యంత్రాలు, తాగునీరు, నీడ, టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, కొనుగోలు సమయంలో సంబంధిత రైతులు రశీదు జారీ చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కోట ప్రసాద్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

నాస్ పరీక్షలో ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్ల పాత్ర కీలకం

- జిల్లా విద్యాశాఖాధికారి యాదయ్య



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జాతీయ సాధన పరీక్షల్లో ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్ల పాత్ర చాలా కీలకమని జిల్లా విద్యాధికారి యాదయ్య అన్నారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో రాజేంద్రప్రసాద్ బీఎడ్ కాలేజ్, ముదిగుంట సూర్యమ్మ బీఎడ్ కళాశాలకు చెందిన ఛాత్రోపాధ్యాయులకు జాతీయ సాధన సర్వే 2024కు సంబంధించి ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్ డిసెంబర్ 4న నిర్వహించే జాతీయ సాధన సర్వేకు ఖచ్చితంగా హాజరుకావాలని, ప్రతి పాఠశాలకు సంబంధించిన పాఠశాల, ఉపాధ్యాయుల ప్రశ్నావళి, ముఖ్యంగా విద్యార్థుల అచీవ్మెంట్ పరీక్షకు సంబంధించిన ఓఎంఆర్లు ఎలాంటి తప్పిదాలు లేకుండా విద్యార్థులు నింపేలా చూడాలని సూచించారు. జాతీయ సాధన పరీక్ష రోజు ఉదయం 8 గంటలకే పాఠశాలకు చేరుకోవాలని, ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులకు జాతీయ సాధన సర్వే పరీక్ష నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ శ్రీనివాస్, ఉమ్మడి పరీక్షల విభాగం కార్యదర్శి వెంకటేశ్వర స్వామి, రిసోర్స్ పర్సన్లు శాంతి కుమార్, భరత్ రావు, సంబంధిత కళాశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

గోలేటికి ఆర్టీసీ బస్సు సౌకర్యం

నవతెలంగాణ-రెబ్బెన

గోలేటి, మంచిర్యాల మధ్య ఆర్టీసీ బస్ సేవలను బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం.శ్రీనివాస్ అధికారులతో కలిసి గురువారం ప్రారంభించారు. గోలేటి గ్రామ ప్రజలు, సింగరేణి ఉద్యోగుల అభ్యర్థన మేరకు జీఎం శ్రీనివాస్ ఆర్టీసీ అధికారులతో మాట్లాడి ఉదయం, సాయంత్రం మంచిర్యాల్ గోలేటి మధ్య బస్సు సౌకర్యానికి చొరవ చూపారు. ఉద్యోగులు, గోలేటి పరిసర గ్రామాల ప్రజలు, ఉద్యోగులు బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఆర్టీసీ ఆర్ఎం సోలోమాన్, మంచిర్యాల డీఎం జనార్ధన్‌లకు ఉద్యోగులు, అధికారులు కృతజ్ఞతలు చెప్పారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకుడు బయ్య మొగిలి, పీఓ ఎం.నరేందర్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ ఉమాకాంత్, ఏరియా ఇంజినీర్ భీంరావ్ జాడే, పీఈ వీరన్న, సివిల్ (ఎస్ఈ) మదీనా బాషా, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి పాల్గొన్నారు.

మండలం ఏర్పాటుతో సంబరాలు

నవతెలంగాణ-బోథ్

మండలం ఏర్పాటుతో గురువారం సొనాలలో మండలవాసులు సంబరాలు జరుపుకున్నారు. మండల సాధన కమిటీ అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో ఆయా గ్రామాల ప్రజలు నాయకులు ఉద్యోగ, నిరుద్యోగ, వ్యాపార, అన్ని కుల సంఘాలు, యువజన సంఘాలు, రైతులు అన్ని పార్టీల ప్రజాప్రతినిధులు కలిసి గ్రామంలోని హనుమాన్ మందిర్ నుంచి శివాజీచౌక్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఘనంగా విజయోత్సవ సంబురాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా రాజకీయాలు కాకుండా సమిష్టి గా నూతనంగా ఏర్పాటు అయిన మన మండలాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని అన్నారు. అలాగే గ్రామంలోని నూతన కార్యాలయాల భవనాల ఏర్పాటుకు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.



శుద్ధ జలం...అందని ద్రాక్ష

- మూలనపడ్డ శుద్ధజల యంత్రం
- పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి



నవతెలంగాణ-కెరమెరి

పేదలకు స్వచ్ఛమైన తాగు నీరు అందించాలనే సదుద్దేశంతో పంచాయతీ కార్యదర్శి కుమారస్వామి గ్రామపంచాయతీ నిధులతో మండలంలోని ఆడ ప్రాజెక్టు పునరావాస గ్రామం నిషానిలో ఆర్ఓ ప్లాంట్‌ను ఏర్పాటు చేయించారు. వ్యాధులు అధికంగా నీటి ద్వారానే ప్రబలుతాయని భవించిన ఆయన ఈ శుద్ధ జలం ప్లాంట్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఇక్కడి అంత బాగున్న రెండేళ్ల క్రితం పంచాయతీ కార్యదర్శి బదిలీ అయ్యారు. అప్పటి నుంచి గ్రామస్తులకు కష్టాలు కూడా మొలయ్యాయని చెప్పొచ్చు. నూతనంగా వచ్చిన గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆర్ఓ ప్లాంట్ మరమ్మత్తులకు వచ్చిన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. తమకు శుద్ధ జలం అందించేల చూడాలని కోరుతున్నారు.

శుద్ధ జలం అందేనా..?

మండల కేంద్రానికి సుమారు 20కిమి దూరంలో నిషాని గ్రామం ఉంటుంది. ఇటు మండల కేంద్రానికి రావాలన్న.. అటు జిల్లా కేంద్రానికి చేరుకోవాలన్నా సుమారు గంట ప్రయాణం చేయాల్సి ఉంటుంది. గ్రామంలో సుమారు 1480 మంది జనాభా ఉంటుంది. గ్రామంలోని ప్రజలు తాగు నీటికి చేతి పంపుల వినియోగిస్తున్నారు. దీంతో వర్షాకాలంలో తరుచు జ్వరాల బారిన పడుతున్నారు. లక్షలు వెచ్చించి కొనుగోలు చేసిన శుద్ధ జలం యంత్రం అందుబాటులో ఉన్న గ్రామస్తులకు శుద్ధ జలం అందని ద్రాక్ష గా మారింది. స్వచ్ఛమైన తాగు నీరు అందించాలని పంచాయతీ నిధులతో శుద్ధ జలం యంత్రాన్ని రెండేళ్ల క్రితం గ్రామంలో పని చేసిన పంచాయతీ కార్యదర్శి కోనుగోలు చేసి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. మినరల్ వాటర్ అందుబాటులోకి రావడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేయగా అది ఎంతోకాలం నిల్వలేదు. వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసిన నెల రోజుల పాటు గ్రామస్తులు స్వచ్ఛమైన తాగు నీరు సద్వినియోగం చేసుకున్నారు.

పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి

గతంలో నిషాని గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పని చేసిన కుమార స్వామి రెండేళ్ల క్రితం బదిలీపై వెళ్లారు. అనంతరం కొత్తగా వచ్చిన ప్రస్తుత పంచాయతీ కార్యదర్శి వాటర్ ప్లాంట్‌ను పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వాటర్ ప్లాంట్ నిర్వహణ బాధ్యత సక్రమంగా లేకపోవడంతో విలువైన ప్లాంట్ తుప్పు పట్టె పరిస్థితి ఏర్పడింది. దీంతో గ్రామస్తులు శుద్ధ జలానికి దూరమవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మూలన పడ్డ మినరల్ వాటర్ ప్లాంట్‌ను వినియోగంలోకి తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

శుద్ధజల యంత్రాన్ని అందుబాటులో తేవాలి

ఆత్రం జంగు, నిషాని



మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం సంతోషకరం. నెల రోజులు మాత్రమే శుద్ధం జలం సద్వినియోగం చేసుకున్నాం. ఆ తర్వాత నిర్వహణ సక్రమంగా లేక ప్లాంట్ పని చేయడం లేదు. శుద్ధజలం సరఫరా నిలిచిపోయింది. దీంతో వర్షాకాలం వ్యాధుల బారిన పడుతున్నాం. అధికారులు స్పందించి వెంటనే మినరల్ వాటర్ ప్లాంట్ వినియోగంలోకి తీసుకురావాలి.

మరమ్మతులకు కృషి చేస్తాం

ఎంపీడీఓ అంజత్ పాషా



నిషాని జీపీలో ఏర్పాటు చేసిన మినరల్ ప్లాంట్ పని చేయడం లేదని గ్రామస్తులు మా దృష్టికి తీసుకువచ్చారు. ఇదివరకే మరమ్మతులకు చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శికి ఆదేశించడం జరిగింది. మరమ్మతులు చేపట్టడానికి సంబంధిత మెకానిక్ లేకపోవడంతో నిరుపయోగంగా ఉంది. వాటర్ ప్లాంట్‌కు మరమ్మతులు చేపట్టి ప్రజలకు శుద్ధ జలం అందించేందుకు చర్యలు తీసుకుంటాం.

అట్టహాసంగా వైజ్ఞానిక ప్రదర్శనలు

- 52వ జిల్లాస్థాయి ఇన్‌స్పైర్ మనక్
- మొత్తం 358 ప్రదర్శనలు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

విద్యార్థుల్లో వైజ్ఞానికత పెంపొందించే ఉద్దేశంతో విద్యాశాఖ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు 52వ జిల్లా స్థాయి ఇన్ స్పైర్ వైజ్ఞానిక ప్రదర్శనలు జిల్లా కేంద్రంలోని సెయింట్ మేరీ ఉన్నత పాఠశాలలో జిల్లా సైన్స్ అధికారి కటకం మధుకర్ అధ్యక్షతన ఘనంగా ప్రారంభమయ్యాయి.

ప్రదర్శనలు ప్రారంభించిన కలెక్టర్

కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, ఎమ్మెల్యే కోవలక్ష్మి, జిల్లా విద్యాధికారి యాదయ్య ముఖ్య అతిథులుగా హాజరై ప్రదర్శనలు ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ సైన్స్, గణితంపై మక్కువ పెంచుకోవాలని సూచించారు. గణితంలో ప్రతిభతోనే తన ఐఏఎస్ ఎంపికైనట్టు తెలిపారు. ఎమ్మెల్యే కోవలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు విజ్ఞానంతో పాటు సంస్కృతి సాంప్రదాయాలను సంరక్షించుకోవాలన్నారు.

మొత్తం 358 ప్రదర్శనలు

జిల్లాలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న వైజ్ఞానిక ప్రదర్శనల్లో మొత్తం 358 ప్రదర్శనలు విద్యార్థులు ప్రదర్శిస్తున్నారు. వీటిలో 108 ఇన్‌స్పైర్ ప్రాజెక్టులు, 250 బాల వైజ్ఞానిక ప్రదర్శనలున్నాయి.

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

వైజ్ఞానిక ప్రదర్శనలో భాగంగా జిల్లాలోని వివిధ పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థినులు విద్యార్థులు వివిధ రకాల అంశాలపై ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఢిల్లీ సీనియర్ అసోసియేట్ శుభదీప్ బెనర్జీ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి, సెయింట్ మేరీ పాఠశాల ప్రిన్సిపాల్ త్రిష్యమ్మ, కాగజ్‌నగర్ ఎంఈఓ వాసాల ప్రభాకర్, డీఈఓ కార్యాలయం ఎఫ్ఏఓ దేవాజీ, ఏసీజీఈ ఉదయ బాబు, ఆసిఫాబాద్ ఎంఈఓ సుభాష్, ఏసీఎంఓ ఉద్ధవ్, సమన్వయకర్తలుగా ధర్మపురి వేంకటేశ్వర్లు, యుఎస్ చారి, కే.ఊశన్న వ్యవహరించారు.

విద్యుత్ లేకుండా బావి నీటి వినియోగం

విద్యుత్తు మోటార్లు అవసరం లేకుండా బావి నుండి పీడనం ఆధారంగా నీటిని పైకి తీసుకురావడానికి ఉద్దేశించిన ప్రాజెక్టును గన్నారం పాఠశాలకు చెందిన శ్రీవాణి, అంజలి ప్రదర్శించారు. బావి నుండి ప్రత్యేక పైపు అమర్చి దానికి ఒక డబ్బాను ఏర్పాటు చేసి దాని నుండి మరొక పైపు ఏర్పరి చేయడంతో పాటు దానికి నల్ల బిగించాలి. మధ్యలో ఉన్న డబ్బాలో సగానికి పైగా నీటిని పోసి వదిలినట్లయితే బావిలో నుండి నీళ్లు పీడనం ఆధారంగా పైకి వస్తాయి.

పోర్టేబుల్ రైస్ వాషింగ్ గాడ్ సెట్

బియ్యం పెద్ద మొత్తంలో కడగడానికి దానిలో ఉన్న మలినాలను తొలగించడానికి సులభంగా ఉండేలా ప్రత్యేకంగా సైకిల్ చైన్‌తో ఏర్పాటు చేసిన యంత్రాన్ని స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న శశాంక్ ప్రదర్శింపజేశారు.

దుమ్ము పైన పడకుండా ఉండే మిషన్

ఇంట్లో సాధారణంగా స్లాబ్ ప్రాంతంలో ఉన్న దుమ్ము దులుపుతున్న క్రమంలో మీద పడకుండా ఉండేలా గొడుగుతో ప్రత్యేకంగా తయారు చేసిన ప్రాజెక్టును సిర్పూర్ యు కేజీబీవీకి చెందిన సుజాత ప్రదర్శించారు.





క్యాంపు కార్యాలయంలో సమగ్ర సర్వే



నవతెలంగాణ-ఆసిఫాబాద్

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇంటింటి సమగ్ర సర్వే గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే తన పూర్తి వివరాలను సర్వే అధికారులకు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సర్వేలో సరైన సమాచారం అందించాలన్నారు. ఇప్పటికే జిల్లాలో సర్వే పూర్తికావడానికి వచ్చిందని, సర్వే ద్వారా సేకరించిన సమాచారాన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేయడం జరుగుతుందన్నారు.

అనాథలకు యూత్ అండ

నవతెలంగాణ-కౌటాల

మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకుని అనాథలుగా మారిన అక్కా చెల్లెళ్ళకు యూత్ సభ్యులు అండగా నిలిచారు. కౌటాల మండలం బోధంపల్లి గ్రామానికి చెందిన రామిల్ల లక్ష్మి, రామిళ్ళ శ్యామల అనే అక్కాచెల్లెళ్ళు ఎవరులేని అనాథలుగా ఉండడానికి ఇల్లు కూడా లేని పరిస్థితి. విషయం తెలుసుకున్న ఎస్ఆర్ఎస్ యూత్ సభ్యులు దాతల సహకారం కోరుతూ మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకుని అనాథలైన ఇద్దరు అక్కా చెల్లెళ్ళకు ఇంటిని నిర్మించేందుకు శ్రీకారం చుట్టారు. ఇట్టి ఇంటి నిర్మాణంలో సహాయ సహకారాలు అందించాలని యూత్ వెల్ఫేర్ సొసైటి అధ్యక్షుడు గుర్లె శ్రీనివాస్ కోరారు.



గిరి వికాసం పథకానికి నిధుల మంజూరుకు కృషి



నవతెలంగాణ-బోథ్

జిల్లా వ్యాప్తంగా గిరి వికాసం పథకం కింద మంజూరైన బోరు బావులకు నిధులు విడుదల చేయాలని గురువారం హైదారాబాద్‌లోని సంక్షేమ భవన్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర గిరిజన సహకార ఆర్థికాభివృద్ధి సంస్థ చైర్మెన్ కోట్నాక్ తిరుపతిని కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం వల్ల వందలాది మంది గిరిజనులు ఖరీఫ్, రబీ, సీజన్‌లలో రెండు పంటలు పండించి ఆర్థికంగా అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని అన్నారు. ఆదిలాబాద్ జిల్లాకు తొమ్మిది కోట్ల రూపాయల నిధులు పెండింగ్‌లో ఉన్నందున స్పందించి మంజూరుకు చొరవ చూయించి గిరిజన ఆదివాసి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. అలాగే త్వరలోనే జిల్లా ఇన్‌చార్జి మంత్రి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి ప్రత్యేకంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు నిధులు వచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర వైస్ చైర్మెన్ కుమురం కోటేశ్వర్, నాయకులు మడావి భీమ్‌రావు, మెస్రం రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలపర్చిన ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించేందుకు కృషి



నవతెలంగాణ-ఉట్నూర్

త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలో కాంగ్రెస్ బలపర్చిన ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించేందుకు కృషి చేస్తామని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని గాంధీ భవనంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షి, రాష్ట్ర ఐటి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్‌రెడ్డి, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ ఆలీ, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, డీసీసీ అధ్యక్షులతో కలిసి ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించడమే లక్ష్యంగా పని చేస్తామన్నారు.

జిల్లా ప్రగతికి తోడ్పాటునందించాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లా ప్రగతికి గజిటెడ్ అధికారులు అందరూ తోడ్పాటునందించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా కోరారు. ఇటీవల నూతనంగా ఎన్నికైన తెలంగాణ గజిటెడ్ అధికారుల సంఘం నాయకులు అధ్యక్షప్రధాన కార్యదర్శులు శివకుమార్, డాక్టర్ రామారావు రాథోడ్ గురువారం కలెక్టర్‌ను ఛాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. కలెక్టర్‌ను శాలువాతో సత్కరించి, మొక్కను అందచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి గెజిటెడ్ అధికారుల సహకారం ఎంతో అవసరమని, రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా జిల్లాను అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు, రాష్ట్రంలోనే జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని కోరారు. టీజీఓల భవనానికి స్థలం కేటాయించాలని, ఎన్నికలకు సంబంధించి పెండింగ్ రెమ్యూనరేషన్ విడుదల చేయాలని కలెక్టర్‌ను కోరారు. గజిటెడ్ అధికారుల సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లవేళలా కృషి చేస్తానని కలెక్టర్ హామీని ఇచ్చారు. అనంతరం సంఘ సభ్యులను అధ్యక్షులు శివకుమార్ కలెక్టర్‌కు పరిచయం చేశారు. అదనపు కలెక్టర్ శ్యామల దేవిని సైతం టీజీఓ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, కోశాధికారి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు రాజేషుడు, వామన్‌రావు, అరుణ, సంయుక్త కార్యదర్శి అనిల్, ప్రచార కార్యదర్శి సంతోష్ కుమార్, కార్యాలయ కార్యదర్శి ధర్మేందర్, సాంస్కృతిక కార్యదర్శి రజనీకాంత్‌రెడ్డి, క్రీడల కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు భగత్ రమేష్, సరోజ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే పల్లెల అభివృద్ధి

- మార్కెట్ కమిటీ చైర్మెన్ బొడ్డు గంగారెడ్డి

నవతెలంగాణ-బోథ్



కాంగ్రెస్‌తోనే పల్లెల అభివృద్ధి సాధ్యమని మార్కెట్ కమిటీ చైర్మెన్ బొడ్డు గంగారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఘన్‌పూర్ గ్రామంలో రూ.3లక్షల నిధులతో గ్రావెల్ రోడ్ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పల్లెలు అభివృద్ధి చెందుతాయని అలాగే నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్, ఇన్‌చార్జి మంత్రి సీతక్క సహకారంతో నియోజకవర్గానికి ప్రత్యేకంగా నిధులు తీసుకువచ్చి నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తామన్నారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాజుల పోతన్న, సొనాల టౌన్ ప్రెసిడెంట్ అనిల్, అంకుష్ పాల్గొన్నారు.

బాసెట్టి మాధవ్‌రావ్ విజ్ఞాన కేంద్రం ప్రారంభోత్సవ, బహిరంగ సభ దృశ్య మాలిక



ప్రాథమిక పాఠశాలను సందర్శించిన ఎస్ఓ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



పట్టణంలోని హమీద్‌పుర ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను గురువారం జిల్లా సెక్టోరల్ అధికారి జె.నారాయణ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు శాతాన్ని, పఠనా సామర్థ్యాలను మధ్యాహ్న భోజనం తదితరాలు పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతం మధ్యాహ్న భోజనం నిర్వహణ పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఇటీవల కొన్ని చోట్ల మధ్యాహ్న భోజనం వికటిస్తున్నందున, కూరగాయలు ఇతర వంట సామగ్రి శుభ్ర పరచడం, వంటగది పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.

పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-తలమడుగు



మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను డీఎస్పీ జీవన్‌రెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్ భవనంతో పాటు పోలీసుల నివాస గదులను చుట్టుపక్క ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. వివిధ కేసులపై ఆరా తీసి రికార్డులను పరిశీలించారు. ఎలాంటి కేసులు కూడా పెండింగ్ ఉంచకూడదని ఎస్సై అంజమ్మను కోరారు. శాంతి భద్రతలను కాపాడేందుకు పోలీస్ సిబ్బంది ఎల్లవేళలా సిద్ధంగా ఉండాలని కోరారు. అనంతరం కానిస్టేబుళ్లతో మాట్లాడి వారి సమస్యల అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటి నీటిని పోశారు. డీఎస్పీ వెంట రూరల్ సీఐ పణిధర్, స్థానిక ఎస్సై అంజమ్మ, కానిస్టేబుళ్లు గోపాల్, ప్రహ్లాద, ప్రభాకర్, మనోజ్ సిబ్బంది ఉన్నారు.

మధ్యాహ్న భోజనం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

- జిల్లా విద్యాశాఖధికారిణి ప్రణీత



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఇటీవల మధ్యాహ్న భోజనం అమలులో అక్కడక్కడ కొన్ని దురదృష్టకర సంఘటనలు జరుగుతున్నందున మధ్యాహ్న భోజన సరుకులను శుభ్ర పరచడంలో గాని వంట పాత్రలు, వంటగది పరిసరాలు శుభ్రంగా ఉంచాలని డీఈఓ ప్రణీత సూచించారు. విద్యార్థులు భోజనానికి ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవడంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. గురువారం పట్టణంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం, విద్యార్థుల పఠనా సామర్థ్యాలను పరీక్షించడంతో పాటు మధ్యాహ్నం అమలు విధానాన్ని ప్రత్యేకంగా పరిశీలించారు. ఇందులో భాగంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆర్పీఎల్‌లో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. కార్యక్రమంలో సెక్టోరల్ అధికారి జె.నారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

వ్యాస రచన పోటీల్లో కృష్ణవేణి పాఠశాల విద్యార్థి ప్రతిభ



నవతెలంగాణ-ఖానాపూర్

ఖానాపూర్ పట్టణంలోని కృష్ణవేణి పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని గాండ్ల శ్లోక వ్యాసరచన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి బహుమతి సాధించింది. గురువారం మొదటి బహుమతి సాధించిన విద్యార్థిని అధ్యాపకులు అభినందించారు. ఖానాపూర్ పట్టణంలోని జెడ్పీఎస్ఎస్ బాలికల పాఠశాలలో నిర్వహించిన ప్రత్యామ్నాయ ఇంధన వనరులు అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి బహుమతి పొందింది. అంతేకాకుండా ఈనెల 30న నిర్మల్‌లో జరిగే జిల్లాస్థాయి వ్యాసరచన పోటీలకు ఈ విద్యార్థిని ఎంపికైంది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ గాండ్ల శ్రీనివాస్ ప్రిన్సిపాల్ రమేష్ విద్యార్థిని అభినందించారు.

రైతు బహిరంగ సభను విజయవంతం చేయాలి

- ఏఎంసీ చైర్మెన్ అబ్దుల్ హాది

నవతెలంగాణ-సారంగాపూర్

ఈనెల 30న మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించే, రైతు పండుగ, రైతు భారీ బహిరంగ సభకు మండలం నుంచి అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హది అన్నారు. గురువారం మార్కెట్ కార్యాలయంలో రైతు పండుగ పోస్టర్లను విడుదల చేసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి గడిచిన ఏడాది పాలనలో రాష్ట్ర ప్రభుత్వం మరే రంగానికి లేని విధంగా వ్యవసాయ రంగానికి అధిక మొత్తం నిధులు కేటాయించిందన్నారు. ముఖ్యంగా రైతు రుణమాఫీతో రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజక వర్గంలో కనీసం 20 వేల మంది నుంచి 30 వేల మంది రైతులకు లబ్ది పొందారన్నారు.

మొరం టిప్పర్ల పట్టివేత



నవతెలంగాణ-ముధోల్

ఏలాంటి అనుమతిపత్రాలు లేకుండా అక్రమ తరలిస్తున్న రెండు మొరం టిప్పర్లను గురువారం పట్టుకున్నట్టు ముధోల్ సీఐ మల్లేష్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం... మండల కేంద్రంలో ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా తరలుతున్న మొరం టిప్పర్‌ను పట్టుకొని, ముధోల్ పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. అలాగే బైంసా నుంచి బాసర వైపు వెళుతున్న మరొక టిప్పర్ కూడా ఏలాంటి అనుమతి పత్రం లేకుండా తరలిస్తున్న దానిని పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. సంబంధిత వాహనాలను, రెవెన్యూ అధికారులకు అప్పజెప్పనున్నట్లు పేర్కొన్నారు.

లాహుజి సాల్వే సేవలు మరువలేనివి

నవతెలంగాణ-నార్నూర్

తొలి స్వాతంత్ర్య సమర యోధుడు వస్తాద్ లహుజీ సాల్వే సేవలు మరువలేనివని మాజీ సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బానోత్ గజానంద్ నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో 230వ జయంతి సందర్భంగా లహుజీ సాల్వే విగ్రహం వద్ద జెండా ఆవిష్కరించి నివాళులర్పించారు. కార్యక్రమంలో అన్నాభావు సాఠె కమిటీ రాష్ట్ర అధ్యక్షులు, నర్సింగ్ మోరే, పీఏసీఎస్ ఇన్‌చార్జి చైర్మెన్ సురేష్ ఆడే, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ షేక్ దాదే ఆలీ, కాంగ్రెస్ మండలాధ్యక్షులు దేవరావ్ లోఖండే, లహుజీ సాల్వే కమిటీ మండలాధ్యక్షులు రాజ్ పంగే గణేష్, వసంత్ ఆడే, సయ్యద్ ఖాసీం, ఫెరోజ్ ఖాన్, డిగాంబర్, కే .మహేందర్ ఉన్నారు.

దయనీయ పరిస్థితిలో రైతాంగం

- విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి చంద్రకుమార్



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలతో రైతాంగ పరిస్థితి దయనీయంగా మారిందని తెలంగాణ రైతు సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు, విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి చంద్రకుమార్ అన్నారు. గురువారం పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పెరుగుతున్న పెట్టుబడులు, నిత్యావసరాల ధరలకు అనుగుణంగా మద్దతు ధరలు దక్కక రైతు కుటుంబాలు వీధిన పడే పరిస్థితి ఏర్పడిందన్నారు. రైతాంగాన్ని ఆదుకునేలా స్వామినాథన్ కమిటీ సిఫారుసులకు అనుగుణంగా రైతులకు గిట్టుబాటు ధరలతో పాటు పంట నష్టపరిహారం, రైతు భరోసా, బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఇందులో భాగంగానే సంఘం 5వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్‌లో నిర్వహించే సభలో దీనిపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు. సభకు రైతు సంఘాల నాయకులు, రైతులు, ప్రజాస్వామిక వాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఎన్టీఆర్ స్టేడియంలో చెకుముకి పరీక్షలు

నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జిల్లాస్థాయి చెకుముకి పరీక్షలు గురువారం నిర్మల్ జిల్లాలోని ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ పరీక్షల సహాయ నిర్వాహణ అధికారి సిద్ధ పద్మ, జన విజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చెలిమెల రాజేశ్వర్, జిల్లా విద్యాశాఖాధికారి రామారావు హాజరయ్యారు. ముఖ్య వక్తగా హాజరైన ప్రొఫెసర్ వెల్మల మధు మాట్లాడుతూ జీవ పరిణామం అను అంశం మాట్లాడారు. పరిణామ క్రమంలో పరిస్థితులను తట్టుకొని జీవించిన జీవులే మనుగడ సాగించునని, వాతావరణ పరిస్థితులు, ఆహార లభ్యత కొత్త జాతుల ఆవిర్భావానికి దారితీస్తుందన్నారు. ఈ పరీక్షల్లో జిల్లా నుంచి ప్రభుత్వ నాన్ రెసిడెన్షియల్ ఇంగ్లీష్ మీడియం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాజూర, తెలుగు మీడియం కామోల్, ప్రభుత్వ రెసిడెన్షియల్ ఎంజెపీ ముధోల్, ప్రయివేట్ ఇంగ్లీష్ మీడియం



వాసవి ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి పరీక్షకు అర్హత సాధించారు. ఈ కార్యక్రమానికి జన విజ్ఞాన వేదిక నిర్మల్ ఇన్‌చార్జీ చెలిమెల పద్మ, జిల్లా సైన్స్ అధికారి డా వినోద్, గౌరవాధ్యక్షులు ఆకుల సుదర్శన్, జిల్లా అధ్యక్షులు అంకం గంగాధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ రఫీక్, ఉపాధ్యాయులు బాజారెడ్డి, నారాయణ వర్మ, గంగన్న, గజపల్లి నర్సయ్య, నబీ మొదలగు వారు హాజరయ్యారు.

తప్పులు లేకుండా డేటా ఎంట్రీ చేయాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్యా, ఉపాధి, కులగణన, సమగ్ర సర్వే ఆన్‌లైన్ డేటా ఎంట్రీని ఎలాంటి తప్పులకు తావు లేకుండా ప్రతి కుటుంబ వివరాలను నమోదు చేయాలని కలెక్టర్ రాజర్షిషా అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీకళాశాల ఆర్ట్స్ అండ్ కామర్స్, విద్యార్థి కళాశాల, సంజయ్ గాంధీ పాలిటెక్నిక్ కళాశాలలను కలెక్టర్ రాజర్షిషా సందర్శించారు. కొనసాగుతున్న సర్వే డేటా ఎంట్రీ ప్రక్రియను సునిశితంగా పరిశీలించారు. డేటా ఆపరేటర్లు తప్పులు లేకుండా ఎంట్రీ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డేటా ఎంట్రీ చేసేటప్పుడు ఎన్యూమరేటర్ తప్పని సరిగా దగ్గర ఉండి నమోదు చేయించాలని అన్నారు. సర్వే డేటా ఎంట్రీలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రతి కుటుంబ వివరాలను క్షుణ్ణంగా, సజావుగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని డేటా ఆపరేటర్లకు దిశ నిర్దేశం చేశారు. ఈ ప్రక్రియపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్డీఓ వినోద్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సీవీఎస్ రాజు, తహసీల్దార్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన అంగన్‌వాడీ అసోసియేషన్

నవతెలంగాణ-నేరడిగొండ

తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ సభ్యులు గురువారం మండల కేంద్రంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఆదిలాబాద్ జిల్లాలోని అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల సమస్యలను అసెంబ్లీలో గళమెత్తాలని కోరారు. ప్రభుత్వం టీచర్లకు గౌరవ వేతనం రూ.26వేలు, ఆయాలకు రూ.13వేలు అందించాలని కోరారు. ఆదిలాబాద్ జిల్లా అంగన్‌వాడీ టీచర్ల, ఆయాల తరపున డిసెంబర్ 9వ తేదీ నుంచి జరిగే తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో గళమెత్తాలని వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తప్పకుండా అసెంబ్లీలో గళమెత్తునని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ పాల్గొన్నారు.



102,108 వాహనాలు గ్రామాల్లోకి వెళ్లాలి

నవతెలంగాణ-సిరికొండ

మారుమూల గ్రామాల్లోకి 102, 108 వాహనాలు తప్పనిసరిగా వెళ్లాలని ఉట్నూర్ అదనపు డీఎంహెచ్ఓ మనోహర్ అన్నారు. గురువారం మండలంలోని వాయిపేట్ గ్రామంలో 102, 108 వాహనాల సిబ్బందితో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండలంలో అనేక మారుమూల గిరిజన గ్రామాలున్నాయని, గ్రామాల్లోకి వాహనాలు వెళ్లడం లేదనే ఆరోపణలు వచ్చాయని అన్నారు. ఆపద సమయంలో ఎవరైనా సిబ్బందికి సమాచారం అందిస్తే తప్పనిసరిగా వెళ్లాలని అన్నారు. గర్భిణులకు ప్రాథమిక కేంద్రాల్లో నెల వారి చికిత్స అనంతరం వారి ఇంటికి వెళ్లి వదిలేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పిట్టబొంగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు ప్రతాప్ నాయక్, 102 జిల్లా కోఆర్డినేటర్ రాజశేఖర్ పాల్గొన్నారు.

నాణ్యతో కూడిన భోజనం అందించాలి

నవతెలంగాణ-నార్నూర్

విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యతతో రుచికరమైన భోజనం అందించాలని మండల ప్రత్యేకాధికారి గంగాధర్, తహసీల్దార్ రాజ లింగం సూచించారు. గురువారం మండల కేంద్రంలోనీ కేజీబీవీ, మోడల్ స్కూల్ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో బియ్యం, వంట సరుకులను, కూరగాయల స్టాక్‌ను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన భోజనం పెట్టాలని ప్రధానోపాధ్యాయుడికి ఆదేశించారు.

రిమ్స్‌లోని సత్రంలో అన్నదానం

ఆదిలాబాద్‌టౌన్ : రిమ్స్‌లోని సత్యసాయి నిత్యాన్నదాన సత్రంలో అన్నదానాలు కొనసాగుతున్నాయి. గురువారం పట్టణానికి చెందిన డాక్టర్ దేవారెడ్డి, డాక్టర్ రమ అశోక్, నౌషద్, చింతలపల్లి కార్తీక్‌రెడ్డిలు అన్నదానం చేశారు. ముందుగా సత్యసాయి చిత్రపటం వద్ద పూజలు చేశారు. అనంతరం రిమ్స్‌లోని రోగి బంధువులకు కుటుంబ సభ్యులు భోజనం వడ్డించారు. కుమారుడి జన్మదినం సందర్భంగా సేవ కార్యక్రమాలు చేపట్టడంతో పలువురు దాతలను అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో దాతల కుటుంబ సభ్యులు, సత్యసాయి ట్రస్టు సభ్యులు ఉన్నారు.

గొప్ప సంఘసంస్కర్త జ్యోతిబాపూలే

నవతెలంగాణ-కడెం

భారతదేశంలో అణగారిన వర్గాల విద్యావకాశాలు, హక్కుల కోసం నిరంతరం పోరాడిన గొప్ప సంఘసంస్కర్త జ్యోతిబా పూలే అని ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు భూమేశ్వర్ అన్నారు. గురువారం జ్యోతిబాపూలే వర్ధంతి వేడుకలను మండలంలోని జెడ్పీఎస్ఎస్ లింగాపూర్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతికై తన తుది శ్వాస వరకు పోరాడిన వ్యక్తి జ్యోతిబాపూలే అని అలాంటి గొప్ప వ్యక్తుల చరిత్ర గురించి, విద్యార్థులు తప్పకుండా నేర్చుకోవాలని వారు తెలిపారు. జ్యోతిబాపూలే నిరుపేదల కోసం పాఠశాలలు ఏర్పాటు చేశారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

దేశరక్షణలో భాగస్వాములయ్యే వారికి ఎన్సీసీ వేదిక

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

దేశ రక్షణలో భాగస్వాములు కావాలనుకునే విద్యార్థులకు ఎన్సీసీ వేదిక అని కమాండింగ్ ఆఫీసర్ కల్నాల్ వికాస్ శర్మ అన్నారు. గురువారం డీటీసీలో ఎన్సీసీ 2వ వార్షిక శిక్షణ శిబిరం ప్రారంభించి శిక్షణ తీరును కెడెట్లకు తెలియజేశారు. ఈ సందర్భంగా కమాండింగ్ ఆఫీసర్ కల్నాల్ వికాస్ శర్మ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని ఆయా పాఠశాలలకు చెందిన విద్యార్థులకు పది రోజుల పాటు 2వ వార్షిక శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. 27న తొలి రోజు సర్టిఫికేట్స్ వేరిఫికేషన్ చేశామని తెలిపారు. రెండవ రోజు గురువారం శిక్షణ తీరు గురించి తెలియజేశామన్నారు. పది రోజుల పాటు మిలటరీ శిక్షణను కెడెట్లకు అందిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కెప్టెన్ జగ్‌రామ్, లెఫ్టినెంట్ ఐలయ్య, ప్రశాంత్, వివిధ స్కూళ్లకు చెందిన ఎన్సీసీ కెడెట్లు, సీనియర్ జేసీఓ భగీరత్, శిక్షణ జేసీఓ బ్రిజేష్ పాల్గొన్నారు.

ప్రజాపాలనపై ఆరోపణలు సరికాదు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రాష్ట్ర ప్రభుత్వం, ప్రజాపాలనపై మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపణలు చేయడం సరికాదని కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్ అన్నారు. కేటీఆర్ వ్యాఖ్యలను నిరసిస్తూ గురువారం పట్టణంలోని ప్రజాసేవ భవన్ ఆవరణలో కేటీఆర్‌తో పాటు కేసీఆర్ ఫ్లెక్సీలను దహనం చేసి నిరసన తెలిపారు. ప్రజలు, రైతులకు సుపరిపాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తే ఉరుకునేది లేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ హయంలో రైతులు వ్యతిరేకించిన దిలావర్‌పూర్ ఇథనాల్ ఫ్యాక్టరీకి అనుమతించారని, నేడు రైతుల పక్షాన నిలబడి దానిని రద్దు చేశామని, గిమ్మ సంతోష్ తెలిపారు. రైతులు, ప్రజల సంక్షేమమం సీఎం రేవంత్‌రెడ్డి అనేక కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. త్వరలోనే రైతు భరోసా కూడా ఇస్తామన్నారు. సంక్షేమ పథకాల అమలును ఓర్వలేక మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపనలు చేయడం మనుకోవాలని హితవు పలికారు. లేని పక్షంలో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీధర్, నగేష్, జాఫర్, శ్రావన్ నాయక్, శ్రీలేఖ, నిమ్మల భూమారెడ్డి, వసంత్, మునిగెల నర్సింగ్, రవి, మన్సుర్ పాల్గొన్నారు.

రైతు పండుగ మహాసభ విజయవంతం చేయాలి

నవతెలంగాణ-ఇచ్చోడ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వస్తున్న రైతు పండుగ మహాసభను రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఇచ్చోడ మార్కెట్ కమిటీ కార్యదర్శి రమేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో మహాసభకు సంబంధించిన గోడ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ గత ఏడాది వ్యవసాయ మార్కెట్‌లోని ఆదాయం ఒక కోటి నలభై రెండు లక్షల 32 వేల రూపాయలు ఫీజు రూపంలో వచ్చినట్లు తెలిపారు. సీసీఐ ఆధ్వర్యంలో గత సంవత్సరంలో ఒక లక్ష ముప్పై రెండు వేల నాలుగు వందలు వచ్చినట్లు తెలిపారు. ధాన్యం ఉత్పత్తిలో దేశంలో ప్రథమ స్థానంలో తెలంగాణ రాష్ట్ర ఉన్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 28, 29, 30 తేదీలలో రైతు వ్యవసాయ ప్రదర్శనలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పెద్ద ఎత్తున మహబూబ్‌నగర్‌లో రైతు పండుగ మహాసభ ఉంటుందని తెలిపారు. ఈ సభ రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కార్యదర్శి ఆస్మా సుల్తానా, సూపర్‌వైజర్ ఇషాకొద్దీన్, మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ సాధనా సర్వే పరీక్షను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-నిర్మల్

జాతీయ సాధనా సర్వే పరీక్షను విజయవంతం చేయాలని డీఈఓ రామారావు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని పంచశీల్ బీఎడ్ కళాశాలలో జరిగిన జాతీయ సాధనా సర్వే పరిశీలకుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. జిల్లాలో డిసెంబర్ 4న నిర్వహించనున్న జాతీయ సాధనా సర్వే పరీక్షకు అన్నీ ఏర్పాట్లు చేశామని అన్నారు. ఇప్పటికే పరీక్ష నిర్వాహకులు రెండు డివిజన్‌లలో శిక్షణ పూర్తి చేశామని, ఇప్పుడు పరీక్షకు పరిశీలకులుగా నియమింపబడ్డ ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. అందరూ చెప్పిన విషయాలు జాగ్రతగా విని, పరీక్షలో ఎటువంటి తప్పిదాలకు ఆస్కారం ఇవ్వకుండా విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో పరీక్షల సహాయ కమిషనర్ సిద్ధ పద్మ, జిల్లా పరీక్షల బోర్డ్ కార్యదర్శి విజయ, ఎంఈఓ రమణరెడ్డి, విజయకుమార్, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి నర్సయ్య జిల్లా విద్యాశాఖ సమన్వయ కర్తలు రాజేశ్వర్, ప్రవీణ్ కుమార్, లింబాద్రి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కుష్టువ్యాధి నిర్మూలన చర్యలు

నవతెలంగాణ-తాంసి

ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాల్లో కుష్టువ్యాధి నిర్మూలన చర్యలు చేపట్టడం జరుగుతుందని తాంసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శ్రావ్యవాణి గురువారం సిబ్బందికి డిసెంబర్ నెలలో చేపట్టే కుష్టువ్యాధి సర్వే కార్యక్రమంలో భాగంగా ఆశ కార్యకర్తలకు, సిబ్బందికి శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ డిసెంబర్-2 నుంచి 15వ తేదీ వరకు మండలంలోని ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాలను కుష్టువ్యాధి లక్షణాలు కలిగిన వారిని గుర్తించి, వ్యాధి లక్షణాలు కలిగిన వారికి ఉచితంగా మందులు అందించడం జరుగుతుందని అన్నారు. వ్యాధి లక్షణాలు కలిగిన వారు ఆందోళన చెందకుండా వారికి ధైర్యం చెప్పారు. క్రమం తప్పకుండా మందులు వాడితే వ్యాధి పూర్తిగా నయం తెలియజేయాలన్నారు. ఆశ కార్యకర్తలు తమ గ్రామాల్లో ఇంటింటి సర్వే నిర్వహించాలని, లక్షణాలు కలిగిన వారిని గుర్తించి, వారి పేర్లను ఆరోగ్య కేంద్రంలో నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది సంపత్ కుమారి, తులసిరాం, లక్ష్మి ఆశా కార్యకర్తలు ఉన్నారు.

మండల స్థాయి గణిత ప్రతిభా పరీక్ష పోటీలు

నవతెలంగాణ-బోథ్

గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని మండలంలోని 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు మండలస్థాయి గణిత ప్రతిభా పరీక్ష పోటీలు నిర్వహిస్తున్నట్టు గణిత ఫోరం మండల కన్వీనర్ గజేందర్, బోథ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేష్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పరీక్షలు 29న ఉదయం 11గంటలకు అన్ని ప్రభుత్వ యాజమాన్యాల పాఠశాలల్లో నిర్వహించనున్నట్టు తెలిపారు. అలాగే ప్రతి పాఠశాల నుంచి 10వ తరగతి చదివే విద్యార్థులు ప్రతి మాధ్యమం నుంచి ముగ్గురు చొప్పున ఈ పరీక్షకు హాజరు కావచ్చునని తెలిపారు. ఇందులో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులు జిల్లా స్థాయిలో జరిగే గణిత ప్రతిభా పరీక్ష, డిసెంబర్ 11న ఆదిలాబాద్‌లో ఉంటుందని తెలిపారు.